
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




మంగళవారం డిసెంబర్ 2 2025 | సంపుటి :03 | సంచిక :152 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# డ్రామాలొద్దు.. టిప్స్ ఇస్తా రండి:



## విపక్షాలకు మోదీ చురకలు

- దేశాభివృద్ధి కోసం విపక్షాలు ప్రభుత్వంతో కలిసి రావాలి అని ప్రధాని నరేంద్ర మోదీ సూచన.
- పరాజయాన్ని అంగీకరించే మనసు ప్రతిపక్షాలకు లేదని విమర్శ.
- సభా సమయాల్లో డ్రామాలు, నినాదాలు వద్దని, చర్చలు తప్పనిసరని హితవు.
- శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో మీడియాతో ప్రధాని మోదీ ప్రసంగం (సోమవారం).

2లో

# డ్రామా అంటే అది:

## ప్రధాని మోదీ వ్యాఖ్యలపై స్పందించిన ప్రియాంకా గాంధీ

- శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు మోదీ మీడియాతో మాట్లాడుతూ చట్టసభల్లో డ్రామాలు వద్దని విపక్షాలకు చురకలు అంటించారు.
- కొత్త ఎంపీలకు స్ఫూర్తినిచ్చేలా ప్రవర్తించాలని, సానుకూల వాతావరణంలో చర్చలు జరగాలని సూచించారు.
- గత పదేళ్లుగా ప్రతిపక్షాల ఆట ప్రజలకు ఆమోదయోగ్యం కాదని, వారు వ్యూహాన్ని మార్చుకోవాలి, టిప్స్ ఇస్తాను అని ఎద్దేవా చేశారు.



2లో

## దూసుకెళ్తోన్న బుల్.. కొత్త రికార్డుల్లో సూచీలు



మిగతాది 2లో

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాన్ని ఉత్సాహంగా ప్రారంభించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ.. ఆర్‌బీఐ వడ్డీ రేట్ల కోత అంచనాలు, దేశీయంగా కొనుగోళ్ల అండతో బుల్ దూసుకెళ్తోంది. దీంతో సూచీలు కొత్త రికార్డుల్లో పరుగులు పెడుతున్నాయి. సెన్సెక్స్ 86వేల మార్క్ దాటగా.. నిఫ్టీ 26,300 పైన కదలాడుతోంది.
ఉదయం 9.40 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ 383 పాయింట్లు ఎగబాకి 86,089 వద్ద నిఫ్టీ (%చీఱఓ్‌ఎ%) 108 పాయింట్ల లాభంతో 26,311 వద్ద ట్రేడ్ అవుతున్నాయి.

## లీజు భూములను కన్వర్షన్ చేసే అవకాశం ఇవ్వలేదు


### : మంత్రి శ్రీధర్‌బాబు



2లో

## దిత్వా తుపాను ఎఫెక్ట్..

### మూడ్రోజులపాటు ఏపీలో వర్షాలు



2లో

## శ్రీకాకుళం జిల్లాలో వర్షాలు..

### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి అచ్చెన్న



2లో



# తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి...

## హడ్కో ఛైర్మన్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



### ప్రతిష్టాత్మక ప్రాజెక్టులపై చర్చ

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హడ్కో ఛైర్మన్ సంజయ్ కులశ్రేష్ఠను కోరారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కులశ్రేష్ఠ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఆర్‌ఆర్‌ఆర్, రేడియల్ రోడ్ల నిర్మాణాలకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని సీఎం హడ్కో ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూర్, అమరావతి మీదుగా చెన్నై వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బందరు పోర్ట్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి, బులెట్ ట్రైన్ నిర్మాణాలపై ముఖ్యమంత్రి... హడ్కో ఛైర్మన్‌ల మధ్య చర్చ సాగింది. గతంలో అత్యధిక వడ్డీ రేటుతో ఇచ్చిన రుణాలకు సంబంధించి రుణ పునర్వ్యవస్థీకరణ (లోన్ రీకన్‌స్ట్రక్చన్) అంశాన్ని సీఎం హడ్కో ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు.

పేజి 2లో ▶

## తెలంగాణ మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సుల కేటాయింపు



హైదరాబాద్: తెలంగాణలోని మహిళా సంఘాల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊతమిచ్చింది. మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సులు కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాష్ట్రంలో మహిళాశక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అద్దెకు ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదటి విడతలో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లోని 150 మహిళా సంఘాలకు 150 బస్సులను కొనుగోలు చేసింది.

# సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు: హరీశ్‌రావు



మిగతాది 2లో

- సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటన ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు.
- ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరుగుతుంటే స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఏం చేస్తోందని నిలదీశారు.
- శంకుస్థాపన చేసే ప్రాజెక్టులు, రోడ్లు గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగపడవా? అని ప్రశ్నించారు.
- ఎన్నికల సంఘం వెంటనే సమీక్షించి సీఎంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.
- విద్యుత్ శాఖను మొత్తం ఆంధ్రప్రదేశ్ అధికారులతో నింపుతున్నారని విమర్శించారు.

# సంపాదకీయం

## మానవీయ పునర్వికాసమే దేశభక్తి

దేశమంటే మట్టి కాదనీ దేశమంటే మనుషులేనని గొప్ప సత్యాన్ని తెలుగువారికి తెలియజెప్పిన మహా వైతాళికుడు గురజాడ అప్పారావు 110వ వర్ధంతి ఆయన మహత్తర జీవితాన్ని, ఆశయాలనూ మరోసారి మన ముందు నిలుపుతున్నది. బ్రిటిష్ పాలనలో మెకాలే మనపై రుద్దిన వలసవాద వారసత్వం నుంచి బయటికి రావాలని ఈ మధ్య ప్రధాని మోడీ పార్లమెంటులో పిలుపునిచ్చారు. దానికి రెండు రోజుల ముందు అదే మోడీ గారే అయోధ్యలో రామమందిరంపై కాషాయధ్వజం ఎగరేస్తూ రామధర్మం పున:ప్రతిష్టించాలనీ ప్రవచించారు–మెకాలేకు విరుగుడు భారతీయులు సర్వతోముఖాభివృద్ధికి సాగిపోవడం తప్ప మనుధర్మం పునరుద్ధరణ కాదు. చెట్టపట్టాల్ పట్టుకుని దేశస్తులందరు నడవాలనీ, అన్నదమ్ముల్లా మతములన్నియు మెలగాలని గురజాడ వారసత్వం మనకు చెబుతుంది.

1862లో పుట్టి 1915లో మరణించిన గురజాడ అప్పారావు షష్టిపూర్తి అయినా చేసుకోలేదుగాని జాతికి అందించిన స్ఫూర్తి మాత్రం చిరస్మరణీయమైనది. మలిన వృత్తులు మాలవారని/ కులము నేర్చిన బలియురొక దే/ శమున/ కొందరు/ వెలికి తోసిరి/ /కులము లేదట ఒక్క వేటున / పసరములు హింసించు వారికి/ కులము కలదట నరుల వ్రేచెడి/ క్రూర కర్ములకున్/ మలిన దేహులు మాలలనుచును/ మలిన చిత్తుల కధిక కులముల/ నెలవొసంగిన వర్ణ ధర్మమ/ ధర్మంబె!/ మంచి చెడ్డలు మనుజులందున/ యెంచి చూడగ రెండె కులములు/ మంచి యన్నది మాలయైతే/ మాల నే నగుదున్ అని ప్రకటించాడు. దళితులపై అత్యాచారాలు నిరంతర సమస్యగా వున్న దేశంలో–నూట పదిహేన్టేళ్ల కిందట ఇలాంటి మాటలనడానికి ఎంత సాహసం కావాలి? అందుకే ఆయన ఎప్పుడూ గుర్తుకు వస్తారు. పదేళ్ల కిందట నరేంద్ర మోడీ అమరావతి శంకుస్థాపన కార్యక్రమంలో మట్టి తీసుకువచ్చిన సందర్భంలో 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అన్న గురజాడ పంక్తులు అందరూ తలుచుకున్నారంటే ఆయన ముద్ర ఎంత సజీవంగా వుందో తెలుస్తుంది. విశ్వగురువు వంటి పెద్ద పెద్ద కితాబులు విన్నప్పడల్లా వట్టిమాటలు కట్టిపెట్టోయ్ గట్టి మేల్ తలపెట్టవోయ్ అనే చురక తగులుతుంది. అభినవ అగ్నిహోత్రావధాన్లను, గ్లోబల్ గిరీశాలను కట్టడి చేయాలంటే మందగించక ముందుకడుగు వేయాల్సిందే తప్ప వినాయకుడిలో ప్లాస్టిక్ సర్జరీని చూసే వెనక చూపు పనికి రాదంటుంది. వలస భావజాలం నుంచి బయటికి రావడమంటే నూతన చైతన్యంతో ముందుకు పోవడం తప్ప వలస పాలన కన్నా ముందున్న సనాతనత్వం కేసి పరుగులు పెట్టడం కాదనీ%ొ%'వెనక చూపిన కార్యం లేదని, మందగించక ముందుకడుగేయాలని' పిలుస్తున్నది. మతాల వారీ మంటలు పెట్టే కుటిల శక్తుల కుట్రలు వమ్ము చేస్తూ చెట్టపట్టాల్ పట్టుకుని దేశస్తులందరు నడువ వలెనోరు అంటుంది. మంచి గతమున కొంచెమేనోరు అన్న మాట గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్ అన్న మహాభారత భావనకు పూర్తి విరుద్ధమైన యుగ సందేశం. గురజాడ భావాలకు, సంస్కరణలకూ ఇప్పుడు గతం కన్నా ప్రాధాన్యత పెరిగిందంటే అందుకు దేశంలో వచ్చిన రాజకీయ సామాజిక దుష్పరిణామాలు ప్రధాన కారణం. ప్రపంచీకరణలో భాగంగా మత మార్కెట్ తత్వాలు విజృంభించిన నేపథ్యం ఇందుకు ప్రధాన భూమిక. ఎప్పుడో తిరస్కరించిన చాందసాలు, మూఢ విశ్వాసాలు కొత్తగా ఊపిరి పోసుకుంటున్నాయి. 'అన్నీ వేదాల్లో వున్నాయష' అనే అగ్నిహోత్రావధాన్లు కంప్యూటర్ల లోంచే పుట్టుకొస్తున్నారు.

### పునరుద్ధరణా, పునర్వికాసమా?

జాతీయోద్యమంలోనూ ఒక భాగం పునరుద్ధరణ వాదం వైపు చూస్తున్న తరుణంలో దాన్నుంచి విడగొట్టుకున్న ఆధునికత ఇది. గురజాడ ఎలాంటి శషభిషలు లేకుండా చాందసాన్ని తిరస్కరించాడు. వ్యావహారిక భాషా వాదంలో ఆయన సూటిగానే బ్రాహ్మణీయ భావజాలాన్ని ఛేదించవలసిన అవసరం చెప్పాడు. ఆ వాదానికి అంతటి వ్యతిరేకత తెలిపిన వారంతా మౌలికంగా సనాతన భావజాలం నుంచి బయటపడని వారే. ఎందుకంటే మొదట్లో వ్యవహార భాషను ఆమోదించని కందుకూరి వీరేశలింగం, తాపీ ధర్మారావు వంటి వారు ఉత్తరోత్తరా వ్యావహారిక భాషా వాదులైనారు. కాని కొందరు ఇప్పటికీ దాన్ని వదిలిపెట్టలేక పోతున్నారు. ప్రజా కవుల ప్రజా కళల మాట అటుంచి సినిమాల్లో కూడా ఆత్రేయ తదితరుల సులభశైలిని వదిలిపెట్టి సంస్కృత పద గుంఫనం పున: ప్రవేశపెట్టడం, ఉద్వేగం తీసుకురావాలంటే సంస్కృత శ్లోకాలను ఆలపించడం చూస్తున్నదే. గురజాడ పేరిట పురస్కారాలను పురాణ ప్రవచనకర్తలకు ఇవ్వడం కూడా మనం చూశాం. చాందసత్వంపై పిడుగులు కురిపించిన 'కన్యాశుల్కం' నాటకాన్ని కేవలం హాస్యప్రధానంగా మార్చి, ఆయన అపహాస్యం కోసం సృష్టించిన గిరీశాన్నే నాయకుడిని కేసిన కుతంత్రం కూడా విస్మరించకూడదు. సనాతన ఆచారాల ప్రకారం గురు శిష్య పరంపరలు ఎలా వుండాలో..ఎవరు స్నానం ఎన్నిసార్లు చేయాలో, స్త్రీలు ఎలా అస్వతంత్రులుగా భయభక్తులతో మెలగాలో రోజూ ఏకరువు పెట్టే పెద్దమనుషులను విద్యార్థులకు సలహాదారులుగా నియమించడం కూడా చూస్తున్నాం. ఇలాంటి తరుణంలో తన కాలాన్ని మించిన దార్శనికతను ప్రదర్శించిన గురజాడ నిజమైన విజనరీ అని గుర్తించాల్సి వుంటుంది. నరుల చెమటను తడిసి మూలం ధనం పంటలు పండవలెనోరు అంటూ కార్మిక కర్షకుల శ్రమను చూశాడు గురజాడ. అటు కార్మికుల పనిగంటలు పెంచుతూ ఇటు రైతుల పంటలనూ కొల్లగొడుతూ కార్పొరేట్లకు కట్టబెట్టడం నేటి పాలకుల వ్యూహం. సంపదను శ్రమజీవులు సృష్టిస్తారు గానీ వట్టిమాటలతో కాదు, ఆ సంపదను మరెవరి దోపిడీకో కట్టబెడితే ప్రజలకు ఎలా లభిస్తుందని విశాఖ ఉక్కు ప్రశ్నిస్తున్నప్పుడు మనకు గురజాడే కనిపిస్తారు.

### ప్రజల భాష కోసం

వలస పాలన కాలంలో తెలుగు వికాసం కోసం, అందునా ప్రజల భాష కోసం పోరాడిన యోధులు గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి. ఇంగ్లీషు భాషలో వచ్చిన నూతన విజ్ఞానాన్ని ఆహ్వానిస్తూనే సామాన్య ప్రజలకు తెలిసే తెలుగు కావాలని కోరుకున్నారు. ఆ నాటి చాలా మంది పండితులకు సంస్కృతం తప్ప తెలుగు నుడికారం తెలియదు. కింది కులాలు చదువుకోరాదని శాసించిన ఫలితంగానే సంస్కృతంలో బోధన జరిగిందనీ, గ్రాంథికం నడిచిందనీ ఆయన స్పష్టం చేశాడు. కేవలం కొన్ని వర్గాలు మాత్రమే చదువుకునే రోజుల మొదట్లో సంస్కృతం వల్ల, తర్వాత ఇంగ్లీషు వల్ల విద్య అందరికీ అందకుండా పోయింది. కనుకనే ప్రజల భాషగా తెలుగును పెంపొందించుకోవలసిన అగత్యమేర్పడింది. నాటి నిజాం రాజ్యంలో ఈ రెంటికీ తోడు ఉర్దూ భాషాధిపత్యం. ఇవన్నీ ప్రభావం చూపించాయి. ఆనాటికి తెలుగువారికి ఒక మహానగరం లేనందువల్లనే సమగ్రమైన వ్యావహారిక భాష పెంపొందలేదని గురజాడ మద్రాసును ఉదాహరణగా తీసుకుని విశ్లేషించి చెప్పారు. ఇప్పుడు మనం విద్యలో మీడియాలో తెలుగును ఉపయోగించుతున్నామంటే గురజాడ గిడుగు పాత్ర కీలకమైంది. అది కూడా చాలా కాలం పట్టింది. 1960ల వరకూ విశ్వవిద్యాలయాలు కూడా వ్యవహారిక గ్రాంథిక భాషలో వుంటేనే పరిశోధనలు ఆమోదించేవి కావు. 1970లలో గాని తెలుగు మీడియంలో ఉన్నత స్థాయి బోధన రాలేదు. తర్వాత ఒకటి రెండు దశాబ్దాలు గడిచాయో లేదో ప్రపంచీకరణ దెబ్బతో పూర్తిగా ఇంగ్లీషు మీడియం కమ్మేసింది. ఇంగ్లీషు వద్దని ఎవరూ చెప్పరు గానీ మాతృభాషలో ప్రాథమిక విద్య నేర్పితే పసిపిల్లలకు తేలిగ్గా పట్టుపడుతుందనేది విద్యావేత్తలు, భాషావేత్తలు కూడా నిరూపించిన సత్యం. కనీసం రెండు మీడియంలు వుండాలి. అయితే గత, ప్రస్తుత ప్రభుత్వాలు అధికారికంగానే తెలుగులో బోధనను అటకెక్కించాయి. ఇంగ్లీషు మీడియం విప్లవాత్మకమైనట్టు భ్రమపెట్టాయి. మొదటి కవిత, నాటకం ఇంగ్లీషులోనే రాసిన గురజాడకు తెలుగు సెంటిమెంటేమీ కాదు, కానీ రాజకీయాల్లో వయోజన ఓటింగు హక్కులాగే వచ్చిన భాషలో చదువుకోవడం ప్రజల హక్కు. తర్వాత వారు ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చు. ప్రజాస్వామ్యం పరిపూర్ణం కావాలంటే భాషా సాహిత్యాల్లోనూ ప్రజాస్వామీకరణ జరగాలని గురజాడ చెప్పాడు. ఈ రెంటికీ వున్న అవినాభావ సంబంధం ఆయన గుర్తించారు. ఇప్పుడు తెలుగు భాష పేరిట చాలా హడావుడి చేసేవారు విద్యారంగంలో వాస్తవ సమస్యలను గుర్తించడమో లేక శాస్త్రీయ విద్యా విధానం రూపొందించడమో చేయరు. కేవలం ఉపన్యాసాలతో సరిపెడుతుంటారు.

# డ్రామాలొద్దు.. టిప్స్ ఇస్తా రండి:

మొదటి పేజీ తరువాయి

: దేశాభివృద్ధి కోసం విపక్షాలు ప్రభుత్వంతో కలిసి రావాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించారు. పరాజయాన్ని అంగీకరించే మనసు ప్రతిపక్షాలకు లేదని దుయ్యబట్టారు. సభా సమయాల్లో డ్రామాలు వద్దని, చట్టసభల్లో చర్చలు తప్పనిసరని హితవు పలికారు . సోమవారం శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మీడియాతో మాట్లాడారు."ఈ పార్లమెంట్ సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చలు సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని చట్టసభ సభ్యులను విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి. చట్టసభల్లో డ్రామాలు వద్దు. సానుకూల వాతావరణంలో చర్చలు జరగాలి. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుతగలవద్దని కోరుతున్నాను. విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి. అవి తమ బాధ్యతను నిర్వర్తించాలి. బలమైన అంశాలను లేవనెత్తాలి" అని మోదీ సూచించారు.

పోలీసులపై ప్రజాభిప్రాయాన్ని మార్చాల్సిన అవసరం ఉంది: మోదీ

"గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలి. వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని ప్రధాని విపక్షాలకు చురకలంటించారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని వెల్లడించారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈసారి పార్లమెంట్ సెషన్ కూడా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బాటలు పరుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

నల్లమాడు: ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నామన్నారు. సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారని తెలిపారు. ఏలూరు జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు గోపీనాథపట్నంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. గుడ్ల నాగలక్ష్మి అనే మహిళకు పింఛను అందజేశారు. అనంతరం నల్లమాడులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదని, ఒక మార్పు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వివరాలన్నీ సచివాలయంలో అందుబాటులో ఉండాలని చెప్పారు. "ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు ఇస్తే.. అవి అసాధ్యమన్నారు. వాటిని సక్సెస్ చేశాం. 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ. 50వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఐదేళ్లలో రూ.1.65లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదు. ఒకప్పుడు ఒక నెల పింఛను తీసుకోకపోతే వాటిని ఇచ్చేవారు కాదు. ఇప్పుడు 2,3 నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం.

"మహిళలకు స్త్రీశక్తి ద్వారా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాం. రైతాంగం ఆదాయం మెరుగవ్వడం కోసం పంచసూత్రాలు అమలు చేస్తున్నాం. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం. పోలవరం కుడి కాలువ ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు ఇస్తాం. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతు సేవా కేంద్రాల ద్వారా ఏయే పంటలు వేయాలి? ఏ మందులు వాడాలి? నీటి సంరక్షణ తదితర వివరాలు తెలియజేస్తాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన మాట ఇచ్చాం. చేసి చూపుతున్నాం.

ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నాం. మహిళలను ప్రోత్సహిస్తున్నాం. రాయితీలు ఇస్తాం. ప్రతి జిల్లాల్లో పరిశ్రమలు రావాలి.. కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలి. వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తాం. కొల్లేరు సరస్సు సమస్య.. ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. దానికి పరిష్కారం చూపుతాం. 2027 గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం.

అమరావతి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 2028 నాటికి మొదట దశ పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే ఇదొక సుందర రాజధాని అవుతుంది. రోడ్ల విషయంలో సమస్యలున్నాయి. జనవరిలోపు రోడ్లపై ఉన్న గుంతలు పూడుస్తామని హామీ ఇస్తున్నా. పవన్ కల్యాణ్ ఒక మాట పదేపదే చెబుతుంటారు. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలని అంటుంటారు"అని చంద్రబాబు తెలిపారు.

## దిత్వా తుపాను ఎఫెక్ట్..
### మూడ్రోజులపాటు ఏపీలో వర్షాలు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుపాను క్రమంగా బలహీనపడుతోందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈ తుపాను గడిచిన ఆరు గంటల్లో గంటకు 5 కి.మీ వేగంతో నైరుతి బంగాళాతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం మీదుగా కదులుతోందన్నారు. దిత్వా తుపాను చెన్నైకి 50 కి.మీ, పుదుచ్చేరికి 130 కి.మీ, నెల్లూరుకి 200 కి.మీ దూరంలో కేంద్రీకృతమైందని, రాబోయే 12 గంటల్లో వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. దీనివల్ల రాబోయే మూడ్రోజులు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపారు.

## పర్యాటకులకు గుడ్ న్యూస్..
### విశాఖ కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జి ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం: సుమారు రూ.7 కోట్ల నిధులతో విశాఖనగరంలోని కైలాసగిరిపై ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జిని ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ.. వీఎంఆర్డీఏ ద్వారా పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. విశాఖను పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు."ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా తట్టుకునేలా గ్లాస్ బ్రిడ్జి డిజైన్ చేశాం. త్వరలో కైలాసగిరిపై త్రిశూల్ ప్రాజెక్టు కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నాం" అని తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి 40 ఎంఎం మందం కలిగిన ల్యామినేటెడ్ గాజును వినియోగించారు. జర్మనీ నుంచి దీన్ని దిగుమతి చేసుకున్నారు. ఒకేసారి 500 టన్నుల బరువు మోయగలదు. గంటకు 250కి.మీ వేగంతో గాలులు వీచినా తట్టుకోగలదు. ఒకేసారి 40 మంది పర్యాటకులు ఎక్కి ప్రకృతి అందాలు వీక్షించవచ్చు.

## సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనపై మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరుగుతుంటే ఎస్ఈసీ ఏం చేస్తోందని నిలదీశారు. శంకుస్థాపన చేసే ప్రాజెక్టులు, రోడ్లు గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగపడవా?అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం వెంటనే సమీక్షించి సీఎంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ శాఖపై మాట్లాడుతూ.. 'విద్యుత్ శాఖను మొత్తం ఏపీ అధికారులతో నింపుతున్నారు. కీలకమైన బాధ్యతల్లో ఆంధ్ర అధికారులను నియమిస్తున్నారు. ప్రభుత్వాన్ని తెలంగాణ వారు నడుపుతున్నారా? వెనకుండి ఏపీ వాళ్లు నడుపుతున్నారా? ఏపీ అధికారులు, అవినీతితో రాష్ట్ర విద్యుత్ రంగం అస్తవ్యస్థమవుతోంది. తక్కువ ధరకే ఎన్టీపీసీ విద్యుత్ ఇస్తుంటే.. కొత్త ప్లాంటు ఎందుకు? కమీషన్ల కోసమే కొత్త పవర్‌ప్లాంట్లు చేపడుతున్నారు. ఈ విషయంలో చర్చ పెడితే ఆధారాలతో నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నాం. కొత్తగా చేపట్టే మూడు ప్లాంట్లకు రూ.45వేల కోట్లు అవుతుంది. పైసా ఖర్చు లేకుండా ఎన్టీపీసీ విద్యుత్ ఇస్తుంటే.. ఇన్ని వేల కోట్లు ఎందుకు?"అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## డ్రామా అంటే అది:

మొదటి పేజీ తరువాయి

చట్టసభల్లో డ్రామాలొద్దని, టిప్స్ ఇస్తానంటూ ప్రధాని మోదీ విసిరిన వ్యంగ్యాస్త్రాలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా స్పందించారు. సమావేశాల్లో భాగంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్), దిల్లీ కాలుష్యం వంటి తీవ్రమైన అంశాలను లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందని ఆమె ప్రశ్నించారు.

"ఎన్నికల నిర్వహణలో అవకతవకలు, ఎస్ఐఆర్, కాలుష్యం వంటివి తీవ్రమైన అంశాలు. వాటిని చర్చిద్దాం. ఈ అంశాలపై చర్చ లేకపోతే పార్లమెంట్ దేనికి..? వాటి గురించి మాట్లాడటమేమీ డ్రామా కాదు. ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అంటే" అని మోదీ విమర్శలకు ప్రియాంక (%ూతీఱఅఖుఅఖు +ఖుఅఎష్ట్రఱ%) బదులిచ్చారు. ప్రధాని మోదీ పార్లమెంట్ వేదికగా ప్రజాసమస్యలపై చర్చించడానికి బదులు మరోసారి నాటకీయ ప్రసంగం చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటుందన్నారు.

డ్రామాలొద్దు.. టిప్స్ ఇస్తా రండి: విపక్షాలకు మోదీ చురకలు

సోమవారం శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోదీ (%ూవీ వీశీఎఱ%) మీడియా మాట్లాడారు. ఆ సందర్భంగా విపక్షాలకు చురకలు పెట్టారు. "కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి. చట్టసభల్లో డ్రామాలు వద్దు. సానుకూల వాతావరణంలో చర్చలు జరగాలి. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుతగలవద్దని కోరుతున్నాను. విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి. గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలి. వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని ఎద్దేవా చేశారు.

## దూసుకెళ్తోన్న బుల్..
## కొత్త రికార్డుల్లో సూచీలు

మొదటి పేజీ తరువాయి

నిఫ్టీలో ఎస్‌బీఐ, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ రాణిస్తుండగా.. టెక్ మహీంద్రా, టాటా కన్స్యూమర్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్ ఒత్తిడికి గురవుతున్నాయి. బ్యాంక్ నిఫ్టీ తొలిసారి 60వేల మార్క్ దాటింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 89.46 వద్ద కొనసాగుతోంది.రెండో త్రైమాసిక జీడీపీ గణాంకాలు అంచనాలను మించి వెలువడడం, ఈనెల 5న వెల్లడయ్యే ఆర్‌బీఐ ద్వైమాసిక సమీక్షలో 'రేట్ల కోత జరగొచ్చనే అంచనాలు' దేశీయ మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చాయి. అటు ఆసియా పసిఫిక్ మార్కెట్లు మిశ్రమంగా కదలాడుతున్నాయి. హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 0.13శాతం లాభంతో ట్రేడ్ అవుతోంది. జపాన్ నిక్కీ 1.3శాతం, దక్షిణ కొరియా కోస్పి 0.66శాతం, ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 0.23శాతం మేర నష్టాల్లో ఉన్నాయి. ఫెడ్ వడ్డీ రేట్ల కోత అంచనాలతో గత శుక్రవారం అమెరికా మార్కెట్లు లాభపడ్డాయి. నాస్‌డాక్ 0.65శాతం, ఎస్అండ్‌పీ 500 సూచీ 0.54శాతం, డోజోన్స్ 0.61శాతం మేర పెరిగాయి.

## లీజు భూములను కన్వర్షన్ చేసే అవకాశం ఇవ్వలేదు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. లీజుకు ఇచ్చిన ప్రభుత్వ భూములను కన్వర్షన్ చేసే అవకాశం ఇవ్వలేదని స్పష్టం చేశారు. పట్టాలు ఉండి.. సొంత భూములు ఉన్నవారికే కన్వర్షన్ ఫీజు పెట్టామని తెలిపారు. గత సర్కారే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే జీవో ఇచ్చిందన్నారు.

"భారత రాష్ట్ర సమితి హయాంలో ప్రభుత్వ భూములపై యాజమాన్య హక్కులను పారిశ్రామికవేత్తలకు ఇచ్చే జీవో తీసుకొచ్చారు. ఖాయిలా పడిన పరిశ్రమల భూములను వినియోగంలోకి తెచ్చే ప్రయత్నమే హిల్ట్ పాలసీ. ప్రభుత్వ భూమిపై హక్కును బదిలీ చేస్తున్నామనేది అబద్ధం. హిల్ట్ పాలసీలో ఎస్ఆర్‌వో రేటు కంటే ఎక్కువ ఫీజు నిర్ణయించాం" అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## శ్రీకాకుళం జిల్లాలో వర్షాలు..
### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి అచ్చెన్న

మొదటి పేజీ తరువాయి

శ్రీకాకుళం: దిత్వా తుపాను ప్రభావంతో తెల్లవారుజాము నుంచి శ్రీకాకుళం జిల్లావ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, జలుమూరు, నరసన్నపేట, పోలాకి, ఎల్ఎన్‌పేట, హిందూపురం, జి.సిగడాం మండలాల్లో తేలికపాటి జల్లులు పడుతున్నాయి. కల్లాల్లో ఎక్కడికక్కడ ధాన్యం రాశులు ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దిత్వా తుపాను దృష్ట్యా అధికారులను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అప్రమత్తం చేశారు. ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి...

మొదటి పేజీ తరువాయి

ఈ అంశంపై హడ్కో ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. సానుకూల వృద్ధి రేటుతో ఉన్న తెలంగాణలో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీరేటుతో దీర్ఘ కాల రుణాలు ఇవ్వాలని సీఎం కోరారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే రుణాలు మంజూరు చేశామని హడ్కో ఛైర్మన్ సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేశారు. మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రుణాలు వేగంగా మంజూరు చేయాలని సీఎం కోరగా ఛైర్మన్ కులశ్రేష్ఠ సానుకూలంగా స్పందించారు. ఈ నెల 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న భారత్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని హడ్కో ఛైర్మన్‌ను సీఎం ఆహ్వానించారు. మావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్, హడ్కో రీజినల్ చీఫ్ పి.సుభాష్ రెడ్డి, హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్లు ఆశీష్ గుండాల, సయ్యద్ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

మంగళవారం డిసెంబర్ 2 2025

# మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నస్పూర్ విద్యార్థులకు

## షి టీమ్ మరియు మహిళా చట్టాల పై అవగాహన కార్యక్రమం

**మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 1**

మహిళలు, విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆక్స్ఫర్డ్ హైస్కూల్, నస్పూర్ విద్యార్థులకు పోక్సో చట్టం, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, ట్రాఫిక్ నియమాలు, T-Safe యాప్ మరియు షీ టీమ్ లపై సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నరేష్ మాట్లాడుతూ పోక్సో చట్టం (POCSO Act):పోక్సో చట్టం (POCSO Act) అనేది లైంగిక నేరాల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించే భారతీయ చట్టం అని,పిల్లలపై జరుగుతున్న అకృత్యాలను అడ్డుకోవడం కోసం పోక్సో చట్టాన్ని రూపొందించింది అని, వికృత చేష్టలతో పిల్లలు జీవించే హక్కును హరించిన వారికి ఈ చట్టం కఠినంగా శిక్షిస్తుంది అని,శారీరకంగా, మానసికంగా




వారిని వేధిస్తే నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటారు అని,2012లో వచ్చిన ఈ ఫోక్సో చట్టం 18 ఏళ్లలోపు పిల్లలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది అని వారిపై అత్యాచారానికి పాల్పడే నిందితులకు కఠినమైన శిక్షలతో పాటు మరణశిక్ష కూడా విధిస్తారు అని అవగాహన కల్పించడం జరిగింది.

ఈవ్ టీజింగ్ (Eve Teasing): విద్యార్థినులు ఆకతాయిల వేధింపులకు గురైనప్పుడు భయపడకుండా వెంటనే డయల్ 100కు లేదా షీ టీమ్ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.



వేధింపులను నిర్లక్ష్యం చేయకుండా ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు.

సైబర్ నేరాలులి (Cyber Crimes) & సోషల్ మీడియా వేధింపులు: సోషల్ మీడియాలో (Facebook, Instagram, WhatsApp) గుర్తు తెలియని వ్యక్తులతో స్నేహం చేయడం, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు పంచుకోవడం వంటి వాటితో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆన్‌లైన్ వేధింపులకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని సూచించారు.



ట్రాఫిక్ నియమాలు (Traffic Rules): వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. మంచిర్యాల జిల్లా షి టీమ్ ఇంచార్జి ఎస్.ఐ. ఉషారాణి మాట్లాడుతూ ::

గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ (Good Touch - Bad Touch): చిన్నపిల్లలు శరీర భాగాలపై ఎవరైనా అపరిచితులు అనుచితంగా తాకినప్పుడు లేదా ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించినప్పుడు అది బ్యాడ్ టచ్ అని గ్రహించి, వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని వివరించారు.

T-Safe యాప్‌లి: విద్యార్థినులు, మహిళల భద్రత కోసం T-Safe యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుని, అత్యవసర పరిస్థితుల్లో దానిని ఉపయోగించే విధానం గురించి వివరించారు.

షీ టీమ్ (She Team): షీ టీమ్ సేవలు, వాటి ఉద్దేశాన్ని గురించి వివరిస్తూ,ఎప్పుడూ అందుబాటులో ఉండే డయల్ 100 లేదా రామగుండం షి టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షి టీమ్ నంబర్ 8712659385 అని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల్ జిల్లా షి టీం ఇంచార్జి ఎస్.ఐ. ఉషారాణి, ఆక్స్ఫర్డ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ జస్టిన్, వైస్ ప్రిన్సిపాల్ సోనూ , స్కూల్ టీచర్లు,షి టీమ్ సిబ్బంది మహిళా కానిస్టేబుల్ శ్రీలత, కానిస్టేబుల్ సతీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విషాదాంతంగా ముగిసిన ప్రేమ కథ..!




- ఇద్దరు ప్రేమికుల ఆత్మహత్య
- కొత్తూరు మండల కేంద్రంలో సంచలనం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం – కొత్తూరు సిఐ నరసయ్య

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం కొత్తూరు మండల కేంద్రంలో ఇద్దరు ప్రేమికులు బలవన్మరణానికి పాల్పడ్డారు. వీరి ప్రేమ కథ ఆత్మహత్య రూపంలో







విషాదాంతంగా ముగియడంతో కొత్తూరులో విషాదఛాయలు అలముకున్నాయి. పొట్ట చేత పట్టుకుని బీహార్ నుండి బ్రతుకుతెరువు కోసం కొత్తూరు వచ్చిన వలస కార్మికుడి కుటుంబంలో చెలరేగిన ఈ కల్లోలానికి ముక్కుపచలానని పసి హృదయాలు పాడే ఎక్కబోతున్నాయి. కొత్తూరు మండల కేంద్రంలో నివాసం ఉంటున్న ట్రక్ డ్రైవర్ నవనీత్ దత్తకు ఇద్దరు కుమార్తెలు ఇందులో అనామిక (21) అనే యువతీ ధనుంజయ్ (25) అని యువకుడితో ప్రేమలో ఉంది. అయితే వీరందరూ ఒకే కంపెనీలో పనిచేస్తున్నారు. గత మూడు రోజులుగా అనామిక కంపెనీకి వెళ్లడం లేదు. సుమారు అనామిక కోసం ధనుంజయ్ ఇంటికి వచ్చాడు. అప్పటికే అనామిక ఫ్యాన్ కు ఉరివేసుకొని కనిపించింది. ఈ దుష్యం చూసి తట్టుకోలేని ప్రేమికుడు అతను కూడా ఆత్మహత్యకు పాల్పడినట్లు కొత్తూరు సిఐ నరసయ్య తెలిపారు. ట్రక్ డ్రైవర్ తండ్రి నవనీత్ దత్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు తెలిపారు. అయితే ఇంట్లో కనిపిస్తున్న సిసి కెమెరాకు సంబంధించిన ఫుటేజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నప్పటికీ అది సరిగ్గా పని చేయడం లేదని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపబోతున్నట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్ పరిశీలించారు..

# గోదావరి బాలోత్సవాల్లో ప్రతిభ చాటిన సందీప్ రెడ్డి,తేజా రెడ్డి



**తెలుగు -వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి, రాజమహేంద్రవరం):**

యస్.కె.వి.టి. డిగ్రీ కళాశాలలో నిర్వహించిన గోదావరి బాలోత్సవం - 2024 లో అనపర్తి పాతవూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కాయిన్స్, కరెన్సీ విభాగంలో యమ్ సందీప్ రెడ్డి ప్రథమ బహుమతి సాధించాడు.గత నెల 29,30 తేదీల్లో నిర్వహించిన బాలోత్సవాల్లో స్టాంప్స్ విభాగంలో యస్ తేజా రెడ్డి కాన్సోలేషన్%-1% బహుమతిని అందుకున్నాడు.ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సుజాత,ఉపాధ్యాయ బృందం విజేతలను అభినందించారు. విద్యార్థులను సరిదిద్దుతూ మార్గనిర్దేశం చేసిన గైడ్ టీచర్ మహమ్మద్ షఫీర్ అహమ్మద్ మాస్టారు కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి. సత్తిరెడ్డి, జి. పట్టాభి, బి. హరిప్రసాదరావు, బి. పద్మకుమారి, కె. పద్మావతి, ఎ. శ్రీలత, డి. శేషాయమ్మ, కె. సతీష్ రాజా, యమ్. సురేష్, వి. మూర్తి, టి. బంగారు నాయుడు, డి. స్రవంతి, యస్. కె. వలీ, కె. శివశంకర్, యన్. ప్రశాంతి, కె. విజయకుమారి, పి. మణి కంఠకుమార్, యమ్. అనిరుథ్, టి. ఉమామహేశ్వరి తదితరులు ఉన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి

**- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 1:**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని సోమవారం మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు ఎన్నికల అధికారి,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,నోడల్ అధికారి శంకర్ లతో కలిసి 1వ విడత,3వ విడత స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ,బ్యాలెట్ నిర్వహణ, పోలింగ్,కౌంటింగ్ అంశాలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఆ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ..ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.నామినేషన్ ప్రక్రియ అనంతరం పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలు,ఏర్పాట్ల



పరిశీలన,బ్యాలెట్ పేపర్ల నిర్వహణ, పోలింగ్ రోజున అవసరమైన ఏర్పాట్లు, కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ,అధికారులు,సిబ్బందికి ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు.నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హులైన అభ్యర్థుల ఎంపిక, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ,పోలింగ్,కౌంటింగ్ సమయంలో పాటించవలసిన నియమాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.నామినేషన్ ప్రక్రియ అనంతరం స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల బాధ్యత ఉంటుందని,ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు,సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కౌంటింగ్ సమయంలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా,పోస్టల్ బ్యాలెట్ పంపిణీ,ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్,పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు,ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ,ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని,ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని,ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు,అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఆ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు హరి ప్రసాద్,మధు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పాత ఊరులో ఘనంగా గీతా జయంతి వేడుకలు

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**



అనపర్తి పాత ఊరిలో గల సత్తి పోతా రెడ్డి తేతలి రామిరెడ్డి రామాలయంలో ఘనంగా గీతాజయంతి వేడుకలు నిర్వహించారు.సోమవారం గీతా జయంతి పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, శ్రీ కృష్ణ భగవానుడు అలంకరణ, 700 శ్లోకాల భవద్గీత సామూహికపారాయణ వేదాంతం భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.గీతా జయంతి శ్రీమద్భగవద్గీత ఆవిర్భావానికి శుభప్రదమైన రోజు.ఐదు వేల సంవత్సరాల క్రితం శ్రీకృష్ణుడు అర్జునుడికి వేద జ్ఞానం యొక్క సారాన్ని బోధిస్తూ, జీవిత అంతిమ లక్ష్యం గురించి అతనికి జ్ఞానోదయం చేసిన రోజు ఇది.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు,భక్తులు పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ములుగు జిల్లా భారతీయ జనతా పార్టీ ఇన్చార్జిగా డాక్టర్ కొరడాల నరేష్...

### - శుభాకాంక్షలు తెలిపిన బిజెపి శ్రేణులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**




భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జిగా డాక్టర్ కొరడాల నరేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ సోమవారం డాక్టర్ కొరడాల నరేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శేర్లింగంపల్లి కి సంబంధించిన పలువురు రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళా మోర్చా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొరదాల నరేష్ కి శుభాకాంక్షలు తెలియజే సారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు లంగటి నరేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కేశవ్, రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శులు దుర్గాప్రసాద్, మణి భూషణ్, జిల్లా కోశాధికారి కృష్ణంరాజు, సీనియర్ నాయకులు వీరయ్య చారి, నర్సింగరావు, నవీన్ గౌడ్, గోపాల్ రావు శేషయ్య, హైదర్ నగర్ డివిజన్ అధ్యక్షులు జి.అరుణ్ కుమార్, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు వంశి రెడ్డి, కూకట్పల్లి పార్ట్ వన్ డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్, మహిళా మోర్చా నాయకురాలు సంధ్య, రజిని, కూకట్పల్లి పార్ట్ వన్ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మురళి కృష్ణ పటేల్, యువ మోర్చా అధ్యక్షులు రవికుమార్ యాదవ్, అవినాష్ పటేల్, యశ్వంత్, గిరీష్, వివేకానంద నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు రిపన్ రాజు,కొట్టే వేణు, రాజు మరియు శేర్లింగంపల్లి కి సంబంధించిన నాయకులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.



# బిజేపిలోకి పలువురు బీఆర్ఎస్ నాయకులు

**మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 1 :**

తాండూర్ మండలంలోని అచలాపూర్ గ్రామంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నవునూరి సుధీర్ గౌడ్ ఆధ్వర్యంలో మంచిర్యాల బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ చేతులమీదుగా బిజెపి కండువా కప్పుకున్న బిఆర్ఎస్ నాయకులు ఈర్ల సంతోష్ ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ గారు మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలకు ఆకర్షితులైన ఈర్ల సంతోష్ గారు ఈరోజు బీజేపీలోకి రావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో నరేంద్ర మోడీ నిధులతోనే గ్రామపంచాయతీ లు నడుస్తున్నాయి అని అదే విధంగా నరేంద్ర మోడీ నాయకత్వాన్నీ బీజేపీ సిద్ధాంతాలను ప్రజలు కోరుకుంటున్నారని తెలియజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో భాగంగా తాండూరు మండల అధ్యక్షులు దూడపాక భరత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, జిల్లా ప్రధానకార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి, మండల ప్రధానకార్యదర్శి పుట్ట కుమార్, మండల ఉపాధ్యక్షులు కొండు రవి, మండల కార్యదర్శి కుంచ గణేష్, బీజేవైఎం మండలప్రధాన కార్యదర్శి అడ్వాల సతీష్, కార్తీక్,రవి, ఉపేందర్, హరీష్, అనిల్ కుమార్, సంతోష్, నరేష్, తిరుపతి పాల్గొన్నారు.

# అనపర్తి ఏరియా ఆసుపత్రి ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ,సంతృప్తి

### - క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు కృషి: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు – వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి(అనపర్తి):**





అనపర్తి ఏరియా ఆసుపత్రిలో 17 నెలలుగా సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి, వైద్యులు,వైద్య సిబ్బంది రోగులకు అద్భుతమైన సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రశంసించారు.సోమవారం అనపర్తి ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే నల్లమిల్లి ఆకస్మిక తనిఖీ నిర్వహించి ప్రసూతి వార్డులో గర్భిణీలు బాలింతలకు వైద్య సౌకర్యాలు ఏ విధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.పలువురు మహిళలు ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ రూ.13 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అదనంగా ఆసుపత్రి అభివృద్ధి కి భవిష్యత్ లో ఇంకా అవసరమైన రూ.7 కోట్ల వరకు నిధులు తీసుకురావడానికి కృషి చేయడం తో పాటు క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు తనవంతు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.వంద పడకల ఆసుపత్రికి 86 వేల చదరపు అడుగుల అవసరం కాగా 50 వేల చదరపు అడుగుల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చెప్పారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం డిసెంబర్ 2 2025

# ఆల్విన్ కాలనీలో అభివృద్ధి పనులను పరిశీలించిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ కార్పొరేటర్ దొడ్ల...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్ కాలనీ లో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని పరిరక్షించడానికి గాను పంతొమ్మిది లక్షల యాభై వేల రూపాయల నిధులతో చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడానికి జరుగుతున్న పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పీజేఆర్ నగరలోని ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించే కార్యక్రమం లో భాగంగా 19.5 లక్షల రూపాయలతో చుట్టూ ప్రహరీ గోడ( కాంపౌండ్ వాల్) నిర్మించడం జరుగుతుందని చైర్మన్ గాంధీ అన్నారు. ప్రహరి గోడ నిర్మాణం పూర్తయిన వెంటనే మొక్కలు నాటి ఉద్యానవనంలాగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలు పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని, కాలనీ ప్రజల అవసరాల కోసం, మౌలిక వసతుల కల్పనకు ఉపయోగించుకుందామని, ప్రహరీ గోడ నిర్మాణము పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ,నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, ప్రహరీ గోడ నిర్మాణం పనుల పై చైర్మన్ గాంధీ అధికారులకు పలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఇ శ్రావణి, చంద్రకాంత్, కాలనీ వాసులు యాదగిరి, రాజుగౌడ్, మల్లేష్, రాజు, శంకర్, వీరబాబు, కృష్ణ, రమేష్, శ్రీను, మల్లేష్, నరేష్, చిన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


## ఏవిబి పురంలో మహాశాస్తా అయప్ప స్వామి 12వ వార్షికోత్సవ మహా కుంభాభిషేక మహోత్సవం...

– ప్రత్యేక పూజలు చేసిన జనసేన పార్టీ నేత ఉమ్మారెడ్డి ప్రేమ కుమార్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లిలోని ఏ.వి.బి పురం శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్ల దేవస్థాన ప్రాంగణంలో మహాశాస్తా అయ్యప్ప స్వామి వారి 12వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజాలకు కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పలి నారాయణ, జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, శివ శంకర్,సింమాద్రి, గోవింద్, ప్రసాద్, పులగం సుబ్బు, ఆనందరావు కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవాలయం పూజారి పదవి విరమణ...




– ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్....

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి గ్రామంలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ కరడ్కర్ గోపాల్ శర్మ పదవి విరమణ సందర్భంగా ఆలయంలో ఉద్యోగ విరమణ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ అర్చకులుగా దేవాలయానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో బండి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ గొట్టిముక్కల నగేష్, రంగా భాస్కర్ గౌడ్, వెంకట్రావు, విద్యాసాగర్ రావు, శారద, శ్రీకాంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భరత్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి... సంక్షేమ సంఘం అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, కార్యవర్గ సభ్యులు బాబు రాజు, అప్నా బజార్ నరేష్, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్, మధుసూదన్ రావు, జగదీష్ తదితరులు మూసాపేట జిహెచ్ఎంసి కార్యాలయంలో అధికారులను కలిసి భరత్ నగర్ కాలనీ సమస్యల పట్ల సోమవారం వినతి పత్రం అందించారు. గత రెండు నెలలుగా ఎన్నోదపాలుగా వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోలేదు అని ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహిస్తున్నారని నాగిరెడ్డి అన్నారు. మీరు చేస్తారని నమ్మకంతో ఈసారి కూడా వినతిపత్రం ఇస్తున్నామని ఈ సమస్యల పట్ల చర్యలు తీసుకోకపోతే మేము సంబంధిత శాఖ మంత్రులను కలిసి వారికి ఇక్కడ పరిస్థితిని తెలియజేస్తాము అన్నారు. మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ ఉద్యోగుల కొరత ఉందని అందువల్లే సమస్యల పరిష్కారం ఆలస్యం అవుతుంది అని తెలియజేశారు. దీనికిగాను నాగిరెడ్డి స్పందించి మీ దగ్గర ఉద్యోగులు లేకపోతే కాలనీ నుండి మేమే వచ్చి శ్రమదానం చేస్తాము మీరు వచ్చి చర్యలు చేపట్టండని తెలియజేశారు. ప్రజల సమస్యలు తీరుస్తాము అనే నమ్మకంతో భారత్ నగర్ ప్రజలు ఓటు వేసి మా సంక్షేమ సంఘాన్ని ఎన్నుకున్నారని వారి సమస్యల పరిష్కారం కోసం మేము నిరంతరం కృషి చేస్తున్నాము అన్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకునే ఉద్యోగులు ఇలా నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోమని నాగిరెడ్డి హెచ్చరించారు.

## మెరుగైన వైద్య సదుపాయాల కల్పన కు ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/మెళ్ళూరు):**
మారుతున్న జీవనశైలితో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అవసరమని, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం బిక్కవోలు మండలం మెళ్ళూరులో రూ.32.50 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## యువతలో నాయకత్వ లక్షణాల తో పాటుగా ఫిట్‌నెస్ పై అవగాహన పెంపొందించాలి... జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్....






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
యువతలో నాయకత్వ లక్షణాలు ఫిట్‌నెస్ పై అవగాహన పెంపొంది చాలని జనసేన పార్టీ కూకట్పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. కెపిహెచ్బి కాలనీలోని లోధా అపార్ట్మెంట్ క్రికెట్ గ్రౌండ్ లో జనసేన నాయకుల యాక్టివ్ ఫిట్నెస్ టెస్ట్ ఆదివారం ఆటవిడుపు కార్యక్రమాన్ని జనసేన నాయకులు పోలేబోయిన శ్రీనివాస్ నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ లకు ముఖ్య అతిథిగా ముమ్మారెడ్డి ప్రేమకుమార్ హాజరై మ్యాచ్ టాస్ వేసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసేన నాయకులకు ఇలాంటి ఆటవిడుపు కార్యక్రమాలు టీమ్ వర్క్, టీమ్ స్పిరిట్, బాడీ యాక్టివిటీస్ కి, మేనేజ్‌మెంట్, డిసిప్లిన్ నాయకత్వ లక్షణాలను మరింతగా అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు. యువతలో ఫిట్నెస్‌పై అవగాహన పెంచే దిశగా జనసేన నాయకులు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలన్నారు.
ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు , యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

## దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు... బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
పవిత్రమైన దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ఏ వి బిపురం లోని శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక సహిత మల్లిఖార్జున స్వామి వార్ల దేవస్థానం ప్రాంగణంలో కొలువైన శ్రీ మహాశాస్టా అయ్యప్ప స్వామి 12 వ వార్షికోత్సవం సందర్భంగా బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, గొట్టిముక్కల దేశాల్, మేకల రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పలి లక్ష్మీనారాయణ, ఫాల్గుణ రావు, ఆర్. వాసు, వినోద్ కుమార్ చందర్రావు, జైరామ్, పాపారావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/కాంద్రేగుల)**
పెదపూడి మండలం కాంద్రేగుల సర్పంచ్ కుదుపూడి వీర వెంకట సత్యనారాయణ కుటుంబ సభ్యులను సోమవారం మాజీ ఎమ్మెల్యే, అనపర్తి నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి కో ఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పరామర్శించారు. ఇటీవల సర్పంచ్ ఇంట్లో బంగారం, వెండి వస్తువులతో పాటు నగదు చోరీ కి గురి కావడం జరిగింది. ఇంకా ఎంపిటిసి పేపకాయల వెంకటరమణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, పార్టీ గ్రామ కన్వీనర్ గెద్దాడ త్రిమూర్తులు,చిన్నయ్య, రాయుడు రమణ,కుడపూడి రమణ, తాళ్లూరి శ్రీను, నీలం రమేష్, తదితరులు ఉన్నారు.

## పిసిడబ్ల్యూఏజిఎం ఆధ్వర్యంలో పాస్టర్ అమ్మల సహవాస కూడిక

బెరిత్ ఫ్యామిలీ వర్షిప్ సెంటర్, ఎన్ఎఫ్సి నగర్ లో పిసిడబ్ల్యూఏజీఎం పాస్టర్ అమ్మల సాహస ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు శాంతిమణి ప్రత్యేక అతిథిగా నక్షత్రమ్మ పిసిడబ్ల్యూఏజీఎం మెయిన్ కమిటీ సభ్యులు పాల్గొని క్రైస్తవ పాస్టర్ అమ్మలందరిని ప్రోత్సహిస్తూ క్రీస్తు బోధనల ప్రకారం సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలి. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము అనే సందేశం అందించారు. పాస్టరమ్మల కమిటి మెంబర్స్ గౌరవ అధ్యక్షురాలు ఆర్ఇవి,రిబ్కాశాం నాతరి అధ్యక్షురాలు సునీత పాల్,ఉపాధ్యక్షులు సుక్క జ్యోతి,ప్రధాన కార్యదర్శి దార్ల ఎలిజబెత్,కోశాధికారి కర్లపూడి మేరీ బాబ్జి ఉప కార్యదర్శి డి.శైలజ రమేష్, ఉప కోశాధికారి సువర్ణ ఆర్గనైజింగ్ సెక్రటరీ నిరీక్షణ ప్రేయర్ లీడర్ దొర్కా పాడి వర్షిప్ లీడర్ షీబా తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులకు ఎదురు దెబ్బ

- పోచారం మున్సిపల్ ఆటోని అడ్డుకున్న స్థానికులు
- పనులు చెల్లించాలి అంటూ చేసే ప్రకటనలు అడ్డుకున్న స్థానికులు



పోచారం మున్సిపల్ పరిధిలోని యంనంపేట్ శ్రీనిధి కళాశాల పన్ను ఎగవేతపై ఆగ్రహం చెందిన స్థానిక ప్రజలు. సోమవారం అన్నోజిగూడ సత్య సాయి హౌసింగ్ కాలనీ,అన్నోజిగూడ చౌరస్తా వద్ద ఉన్న చిరు వ్యాపారులు,పోచారం గ్రామస్తులు,పనులు చెల్లించాలని ప్రకటన చేస్తున్న మున్సిపాలిటీ ఆటోని అడ్డుకొని మైకులను బందు చేయించారు. మున్సిపల్ అధికారులు సామాన్యుల వద్ద,చిరు వ్యాపారుల వద్ద పనులు సమయానికి వసూలు చేస్తున్నారు. కానీ పేరు మోసిన శ్రీనిధి కళాశాల వంటి యజమాన్యాలు కోట్ల రూపాయల పనులు ఎగ్గొడుతున్న మున్సిపల్ అధికారులు,జిల్లా ఉన్నత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీనిధి,రాక్ వుడ్ ఇతర పేరుమోసిన బడా విద్యాసంస్థలు ప్రభుత్వానికి కట్టాల్సిన పనులను కట్టినప్పుడే తాము కూడా మున్సిపల్ కి టాక్స్ లు చెల్లిస్తామని స్థానిక ప్రజలు స్పష్టం చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వానికి కట్టాల్సిన పన్ను ఎగ్గొడుతున్న పెరుమసిన విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ టీయూడబ్ల్యూజే ధర్నా కరపత్రాల ఆవిష్కరణ

రేడ్డిమల్ల నర్సయ్య తో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా ధర్నా కరపత్రాలను టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు రొక్కం దేవ రెడ్డి ఆవిష్కరించారు
దేవ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వృత్తి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు
డిసెంబర్ 3న హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న మహా ధర్నాకు రాష్ట్ర జాతీయ జిల్లా మండల నాయకులు తోడ్పడాలని యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు
ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జొన్నల రాజు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు దుంపెట్ల నాగరాజ సలహాదారు మందాల సంజీవ్ సభ్యులు నరేష్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచికలపాడు గ్రామ సర్పంచిగా జనరల్ కోటలో మల్లికార్జున రెడ్డి నామినేషన్ దాఖలు....

భువనగిరి మండలంలోని మండలం పెంచికలపాడు గ్రామ సర్పంచ్ గా జనరల్ కోటలో పన్నాల మల్లికార్జున రెడ్డి నామినేషన్ వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ గ్రామ పెద్దలు పాల్గొని నామినేషన్ సమర్పించడం జరిగింది వారు మాట్లాడుతూ మల్లికార్జున్ రెడ్డి గారిని గెలిపించుకొని గ్రామ అభివృద్ధికి సహకరించుకుందామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు హే రే కార్ శ్రీను సిల్వర్ నర్సింగ్ రావు అచ్చిరెడ్డి సిద్ధారెడ్డి నరసింహ భూములు బాల్ దే ఐలయ్య మహేష్ సుబ్బురు సిద్ధులు రాజు పోశయ్య మహేష్ చిన్నం మహేష్ సిల్వర్ శ్రీను గోపే మైసయ్య క్రాంతి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సునీత వైన్స్ ను ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

భువనగిరి పట్టణం లోని స్థానిక రాయగిరి లో నూతనంగా ఏర్పాటు చేసిన సునీతా వైన్స్ దక్కించు కున్న కడారి నరేష్ ను మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ముఖ్య అతిగా పాల్గున్ని వైన్స్ ను ప్రారంభించరు ఈ సందర్భంగా నరేష్ ను ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు గందమల్ల వెంకటేష్ దట్రాక్ వెంకట్ రమణ కడారి బాచి కడారి చందు హీరకర్ శ్రీను తదితరులు పాల్గున్నారు.

# జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

- అడ్వర్టయిజ్మెంట్ల బకాయిలను చెల్లించాలి
- జాప్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య
- సమాచార భవన్ ఎదుట జర్నలిస్టుల భారీ ధర్నా

**తెలుగు వెలుగు హైదరాబాద్, డిసెంబర్ 01:** తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు సోమవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్ (సమాచారభవన్) ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెంది అనేక మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని జర్నలిస్టులు ముక్తకంఠంతో నిరసించారు. సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య ధర్నానుద్దేశించి మాట్లాడుతూ,




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా... జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని, కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఆరోగ్య భీమా పథకాన్ని అటకెక్కించారని, చిన్న మధ్య తరహా పత్రికలను సంక్షోభంలో పడేసారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం తీరని



అన్యాయం చేసిందంటే...అంతకంటే ఎక్కువగా ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల



ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేశారని విమర్శించారు. సుప్రీకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, ఇది చాలా అన్యాయమని, ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో ఉచిత విధ్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికలను ఎంపానెల్ లో చేర్చాలని, అడ్వర్టయిజ్మెంట్ పెంటింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య కోరారు. ఈ ధర్నాలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, ఆర్.వెంకటేశ్వర్లు, కుడుతాడి బాపురావు, ఎం.యాదగిరి, కె.పాండురంగారావు, వివిధ జిల్లాల నాయకులు కంతేటి రమాదేవి, పద్మనాభరావు, ఉదయ్ భాస్కర్ రెడ్డి, గిరిబాబు, అక్బర్ పాషా, పంతాటి రవీందర్, పి.గోపాల్, ఎం.గోపాల్, జక్కుల విజయకుమార్, స్వామిదాస్, మిట్టపల్లి మధు, సత్యగౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు, నీల నరేష్ , మల్లేష్, అశోక్,శంకర్, డప్పు రామస్వామి, శాంతి, సౌభాగ్యవతి, సుష్మ, మంజులారెడ్డి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ డీ ఎస్ జగన్ కు అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్ ఇ. మీ కరీంనగర్ లో ఘనంగా గీతా జయంతి వేడుకలు



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 1**

కరీంనగర్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో గీతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గీతా జయంతి సందర్భంగా పాఠశాలలోని చిన్నారులందరూ 12 వ అధ్యాయం, భక్తి యోగం అష్టాదశ శ్లోకీ గీత పఠనం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బల్మూరి కరుణాకర్ రావు, నర్సింగరావు, శ్రీనివాస్ రావు, సి ఎ మహేష్, శ్రీకృష్ణ భగవానుడి గొప్పతనాన్ని తెలియజేస్తూ ఇంటింటికి భగవద్గీత లో భాగంగా డాక్టర్ నాళ్ల సత్య విద్యసాగర్ భగవద్గీత పుస్తకాలను విద్యార్థులకు, ఆచార్యులకు ఇతర ఉద్యోగులకు కూడా అందించారు.

ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందున ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ,మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్,పులాల శ్యామ్, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులా దేవి, తదితరులు అభినందనలు తెలియ చేసారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## చిలుకలయ్య గుడిలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), డిసెంబర్ 1:** ఎన్టిపిసి భీమునిపట్నంలోని చిలుకలయ్య గుడిలో అయ్యప్ప స్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళ మేళం ప్రత్యేకతను చాటుకుంది. పూజల అనంతరం అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. బ్రహ్మశ్రీ అరుణ్ కుమార్ నంబూద్రి, ఏసీపి రమేష్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ చేతుల మీదుగా ప్రారంభించారు. భక్తీ, క్రమశిక్షణతో మండల దీక్షలను పూర్తి చేసుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఏసిపి రమేష్ ఈ సందర్భంగా తెలిపారు. సోమవారం నుంచి జనవరి 14వ తేదీ వరకు అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.



## ప్రభుత్వ విప్ వాహనం తనిఖీ

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి చెక్ పోస్ట్ వద్ద వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాహనాన్ని సోమవారం అధికారులు, పోలీసులు సంయుక్తంగా తనిఖీ చేశారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో ఆది శ్రీనివాస్ వాహనాన్ని అధికారులు ఆపి క్షుణ్ణంగా చెక్ చేశారు.వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూర్తిగా సహకరించారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు



## లోక కళ్యాణం కొరకు భీమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

- కోడె మొక్కులు చెల్లించిన ఆలయ ఈవో ఎల్. రమాదేవి

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి బాలాలయంగా రూపుదిద్దుకున్న శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో లోక కళ్యాణం, విశ్వ శాంతి కొరకై సోమవారం ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శాంతి హెూమాన్ని నిర్వహించారు.

**గేటు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం**

భీమేశ్వరాలయానికి పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా భీమేశ్వరాలయం నుండి పార్వతీపురం వెనుకవైపు వీఐపీ రోడ్డులో కొత్తగా క్యూ లైన్



నిర్మించారు. నటరాజ విగ్రహం కూడలి వద్ద ఈ క్యూ లైన్ రోడ్డుపైనే ఉండడంతో భక్తుల రాకపోకలకు



ఇబ్బందిగా మారింది. దీంతో అక్కడ అధికారులు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించి అందుబాటులోకి తేవడంతో భక్తులకు ఇబ్బందులు తొలిగాయి. అదేవిధంగా పార్వతీపురం ధర్మశాలలో బస చేసే భక్తుల వాహనాలు భీమేశ్వరాలయం వైపు రాకుండా ఉచిత అన్నదాన సత్రం ముందు కొత్తగా గేటు నిర్మాణం చేపట్టారు. ఈ గేటు నిర్మాణంతో వాహనాలు లోపలికి రాకుండా నివారించడంతోపాటు ట్రాఫిక్ సమస్య తప్పినట్లయింది.

# ఐఎంఏ కరీంనగర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ .

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 1**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. సుమారు 200 మందికి పైగా సీవీఎం కళాశాల విద్యార్థులు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే పార్కు నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన తెలంగాణ చౌరస్తా, ప్రతిమ మల్టిప్లెక్స్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వద్ద ముగిసింది.

ఈ సందర్భంగా ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రమణాచారి మాట్లాడుతూ, ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ ఈ సంవత్సరం నిర్ణయించిన థీమ్ "ఓవర్‌కమింగ్ డిస్రప్షన్, ట్రాన్స్‌ఫార్మింగ్ ది ఎయిడ్స్ రెస్పాన్స్" అని గుర్తుచేశారు. వ్యక్తిత్వ వికాసం, నీతి-నిబంధనలకు కట్టుబడి ఉండడం వంటి జీవన విలువలు ఎయిడ్స్ వంటి వ్యాధులను నివారించడంలో కీలకమని ఆయన పేర్కొన్నారు.

అనంతరం ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అకుల శైలజ మాట్లాడుతూ, ఎయిడ్స్ సోకిన కుటుంబాలు ఇప్పటికీ సమాజంలో వివక్షను, సామాజిక ముద్రను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారు పడుతున్న మానసిక-సామాజిక సమస్యలను సమాజం




అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మహేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎయిడ్స్ గుర్తింపు, చికిత్స కోసం అందుబాటులో ఉన్న యాంటీ రెట్రోవైరల్ చికిత్స (ఏఆర్‌టీ ) సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు డాక్టర్ వర్సి, డాక్టర్ నీలిమ ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దర్మాటాలజీ విభాగాధిపతి డాక్టర్




అంజిబాబు, డాక్టర్ రమేష్ కొల్లూరి, డాక్టర్ శివకుమార్, డాక్టర్ సునిల్ రెడ్డి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ గీతా రెడ్డి, డాక్టర్ రవికాంత్, డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ ఆదేపు సైలజ, సీవీఎం చైర్మన్ డాక్టర్ చాట్ల శ్రీధర్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్

- నర్సాపూర్ మండల అధ్యక్షులు నీలి నగేష్ ఆధ్వర్యంలో
- ఎల్లాపూర్ గ్రామపంచాయతీ బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నిక

మెదక్ జిల్లానర్సాపూర్ భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండల అధ్యక్షులు నీలి నగేష్ అధ్యక్షతన ఎల్లాపూర్ గ్రామానికి



చెందిన మొగులయ్య సోమవార నాడు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. అదేవిధంగా ఎల్లాపూర్ సర్పంచ్ బిజెపి అభ్యర్థిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లో మూడవఈ సారీ మోడీ హరి పాలన సాగుతుంది అంటే దేశ ప్రజలే భారతీయ జనతా పార్టీకి జై అంటున్నారు రానున్న ఎన్నికలలో బిజెపి సర్పంచ్ అభ్యర్థులుగా నియమించిన వారు గెలుపు ఖాయమని నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయతీలు బిజెపి సర్పంచ్ అభ్యర్థులుగా నిలిపి వర్గ బిజెపి పార్టీ కార్యకర్తలు సర్పంచ్ అభ్యర్థికి సహకరించివారి గెలుపు కోసం ప్రతి ఒక బిజెపి కార్యకర్త నాయకులు అందరం పాల్గొని వారి విజయాలకు విజయ సూచికలు కావాలని వారు తెలియజేశారు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాదే బాలరాజు ఎల్లాపూర్ బూత్ అధ్యక్షులు నాగరాజు మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజు పట్టణ కో కన్వీనర్ నరేందర్ బూత్ అధ్యక్షులు మల్లేష్ మాజీ భూత అధ్యక్షులు వీరేష్ బిజెపి సభ్యులు నాగేష్ గౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో రద్దీగా మారిన భీమేశ్వరాలయం

- తలనీలాలు సమర్పించి, కోడెమొక్కుల చెల్లింపులు
- స్వామివారిని దర్శించుకొని తరించిన భక్తులు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆలయ ఈవో ఎల్.రమాదేవి





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన భీమేశ్వర ఆలయం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో స్వామివారి దర్శనానికి రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. భక్తులతో కల్యాణకట్ట, ఆలయ పరిసరాలు,క్యూలైన్లు ప్రసాదాల విక్రయ కేంద్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. వీఐపీ రోడ్డు, ఆలయ పార్కింగ్, పరిసరాల వీధులు భక్తుల రాకపోకలతో రద్దీగా మారాయి. స్వామివారి దర్శనానికి దాదాపు మూడు గంటలకు పైగా సమయం పట్టింది. భక్తులు కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి పుణ్యస్నానాలు ఆచరించి. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కులను కుటుంబ సమేతంగా చెల్లించుకున్నారు. దాదాపు 40 వేలకు పైగా మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఎండలు మండుతుండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రమాదేవి ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆలయ ఏఈవోలు అశోక్ కుమార్, శ్రావణ్ కుమార్, ఆలయ డిఈ మధు రఘునందన్, ఎడ్ల శివ సాయి, ఒన్నారం భాస్కర్, సిబ్బంది ఉన్నారు.

# 50వేల రూపాయలకు మించి నగదు తీసుకెళ్లరాదు

- ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి
- వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

భారత ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎన్నికల సమయంలో 50వేలకు మించి నగదు తీసుకెళ్లరాదని వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా సోమవారం కోరుట్ల రోడ్డులో ట్రాఫిక్ ఆర్ఎస్ఐ తన సిబ్బందితో వాహనాల తనిఖీ క్షుణ్ణంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, 50వేల రూపాయలకు మించి నగదు తీసుకువెళ్లాల్సి వస్తే, దానికి సంబంధించిన సరైన ఆధారాలు (రసీదులు, బ్యాంక్ పత్రాలు) తప్పనిసరిగా చూపించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, మద్యం, నగదు అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్సై తెలిపారు.

# జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నేటి నుంచి



**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), డిసెంబర్ 1:**

పెద్దపల్లి జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన(2025-26), ఇన్ స్పైర్ అవార్డ్స్ మనాక్(2024-25) జంట ఎగ్జిబిషన్ లను 2, 3, 4 తేదీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్.టి.పి.సి. రామగుండంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి.శారద సోమవారం తెలిపారు. ఈమేరకు ఆమె సోమవారం పాఠశాలలోని ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలోని అన్నీ యాజమాన్యాలలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుంచి డి.ఎల్.బి.వి.పి.లోని 7 ఉప అంశాలకనుగుణంగా జూనియర్(6-8 తరగతుల విద్యార్థులు), సీనియర్(9-12 తరగతుల విద్యార్థులు) విభాగాలలో సమాజహిత, వినూత్న ప్రాజెక్టులతో హాజరుకావాలని డి.ఇ.ఓ. పేర్కొన్నారు. అలాగే జిల్లా నుంచి గత విద్యా సంవత్సరం ఎంపిక కాబడిన 106 ఇన్ స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రాజెక్టుల విద్యార్థులు సైతం ఇందులో పాల్గొని తమ ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తారని ఆమె తెలిపారు. మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, గైడ్ టీచర్స్ తమ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించి నాణ్యమైన ఆవిష్కరణలను ప్రదర్శించేలా తగు రీతిలో సహాయ సహకారాలనందించాలన్నారు. ఇన్ స్పైర్ అవార్డులకు ఎంపికైన ప్రతి విద్యార్థి తప్పకుండా ఈ మూడు రోజుల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు గైకొనాలని డి.ఇ.ఓ. పేర్కొన్నారు. డి.ఎల్.బి.వి.పి.లో భాగంగా 'స్టెమ్ ఫర్ వికసిత్, ఆత్మనిర్భర్ భారత్' ప్రధాన ఇతివృత్తంగా సుస్థిర వ్యవసాయం, వ్యర్థ పదార్థాల నిర్వహణ, ప్లాస్టిక్స్ కు ప్రత్యామ్నాయాలు, గ్రీన్ ఎనర్జీ, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వినోదభరితమైన గణిత నమూనాలు, ఆరోగ్యం, పరిశుభ్రత, నీటి సంరక్షణ నిర్వహణ ఉప అంశాల్లో విద్యార్థులు తమ ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించాలని తెలిపారు. అలాగే "ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం" అనే అంశంపై విద్యార్థులు సెమినార్ లో పాల్గొనాలని డి.ఇ.ఓ. పేర్కొన్నారు. ఇందులో డి.సి.ఇ.బి. కార్యదర్శి వి.హన్మంతు,మండల విద్యాధికారులు జి.మల్లేశం, టి.సురేందర్, టి.విమల, ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.ఆగయ్య, స్వర్ణలత, పలు కమిటీలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డి.ఇ.ఓ జి.శారద ఎన్.టి.పి.సి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంతను కలిసి ఎగ్జిబిషన్లకు ఆహ్వానించారు.

# ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం



**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), డిసెంబర్ 1:**

శ్రీనంబులాద్రి స్వామి వారి దేవస్థానం నిమ్మనపెల్లిలోని నరసింహస్వామి ఆలయం ప్రాంగణంలో ప్రత్యేక పూజలు జరిపి స్వామి వారికి గతంలో తేదీ 5.1.2025 రోజున అధిక పెన్షన్ కొరకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా, సత్వరమే అధిక పెన్షన్ వచ్చుటకు, ఎన్.టి.పి.సి. విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆకుల రాంకిషన్ కట్టిన ముడుపు విప్పి అధిక పెన్షన్ వచ్చిన సంబరాలు జరుపు కొన్నారు. అధిక పెన్షన్ రాని వారి కోసం కూడా ఎన్.టి.పి.సి. విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రయత్నాలు కొనసాగిస్తూ.. వీరి కోసం కూడా మరోసారి నంబులాద్రి స్వామిని మన ప్రయత్నాలు ఫలించేలా కోరారు. ఈ కార్యక్రమంలో అధిక పెన్షన్ వచ్చిన వారు, రాని మిత్రులు, రామగుండంలో పనిచేసి వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న మిత్రులు కూడా కుటుంబ సమేతంగా వచ్చి పూజలు చేసి సమావేశములో పాల్గొని ఆడి, పాడి విజయవంతం చేశారు. ఈ సమావేశానికి ఆకుల రాంకిషన్ అధ్యక్షత వహించగా.. ఇతర కార్యవర్గ సభ్యులు తిరుమల సురేందర్, చెప్యాల శ్రీపతిరావు, దుర్గం నర్సయ్య, మంగళంపల్లి రాంనారాయణ, దేవ లాలయ్య, హెచ్.వి.గోపాల్ రెడ్డి, ఏడేల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహీత సమాజాన్ని నిర్మిద్దాం





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 01**

వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది మరియు విస్డం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తంగా కలిసి జమ్మికుంట పట్టణంలో వరల్డ్ ఎయిడ్స్ డే ర్యాలీని చేపట్టడం జరిగింది ఈ ర్యాలీ జమ్మికుంట పట్టణంలోని పురవీధుల గుండా తిరుగుతూ హెచ్ఐవి నివారణ మనందరి బాధ్యత,ఓ యువత మేలుకో హెచ్ఐవి గురించి తెలుసుకో, కండోమ్ వాడండి హెచ్ఐవి నివారించండి,ఆరోగ్యమే ముద్దు హెచ్ఐవి వద్దు,సురక్షిత శృంగారం జీవితం బంగారం,హెచ్ఐవి గురించి చర్చిద్దాం హెచ్ఐవి నివారిద్దాం, వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ చందన,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి విస్డం కళాశాల ప్రిన్సిపాల్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలనీ అన్నారు. హెచ్ఐవి వైరస్ మానవ శరీరంలో రోగనిరోధక శక్తిని తగ్గిస్తుంది అన్నారు. అసురక్షిత శృంగారం వలన, కలుషితమైన రక్తం ఎక్కించడం వల్ల, కలుషిత సిరంజిలు, సూదులు వాడటం వల్ల ఈ వైరస్ ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపిస్తుంది అన్నారు.ఎయిడ్స్ వ్యాధి గ్రాస్తులపై వివక్ష చూపరాధన్నారు.

ఈ కార్యక్రమములో డాక్టర్ మొలుగు చందన, డాక్టర్ సంధ్యారాణి, విస్డం కళాశాల ప్రిన్సిపాల్ విజేందర్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు, కళాశాల విద్యార్థులు ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ జాగృతి బీసీ సెల్ అధ్యక్షుడిగా శ్రీరాముల రమేష్ నూతన నియామకమ్.



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 1**

తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా కండువా కప్పి శ్రీరాముల రమేష్ ని జాగృతి(బీసీ) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియమించడం జరిగింది. అనంతరం శ్రీరాముల రమేష్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ లక్ష్యంగా పోరాడుతున్న కవిత బాటలో నడుస్తామని ,నన్ను నియమించినందుకు జాగృతి అధీ నేత్రి కవిత ,జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్సింగ్ , జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ , ఆదివాసి జాగృతి జిల్లా అధ్యక్షులు కుతాడు శ్రీనివాస్ , రంగరవేణి లక్ష్మణ్ , హెచ్ రాజు, ఘర్షకుర్తి విద్యాసాగర్, సహకరించిన తోటి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కొల్చారం మండలం రంగంపేట శివంపేట మండలం సిగిల్లాపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక





మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 1**

మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట శివంపేట మండలం సిగిల్లాపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తలారి దుర్గేశ్, మాజీ ఎంపిటిసి గోకని రాజు గౌడ్,మాజీ ఉప్ప సర్పంచ్ యాదయ్య గార్లతో సుమారు 100 మంది నాయకులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి సికింద్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు నెంబర్ నరేష్ యాదవ్ 30 మంది బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఈ సందర్భంగా మాట్లాడుతూ. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా పార్టీ శ్రేణులు, కొత్తగా చేరిన నాయకులు చురుకుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు చేరువగా సేవలందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూల్చారం మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్,రంగంపేట తాజా మాజీ సర్పంచ్ సుజాత రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు గుండా కృష్ణ, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొంగుల రవీందర్ గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుల గోవర్ధన్, హనుమంత్ రెడ్డి, యాదవ రెడ్డి, రామచందర్ రెడ్డి, సత్యనారాయణ, శేఖర్, వెంకటేష్ గౌడ్, యాదగిరి, రమేష్ ,పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈతచెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

-ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు



**తెలుగు వెలుగు మంథని ప్రతినిధి,డిసెంబర్ 01:**

మంథని మండలం మల్లెపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి సంతోష్ గౌడ్ అనే గీతకార్మికుడు ఆదివారం సాయంత్రం ఈత చెట్టు గీస్తుండగా ప్రమాదవశాత్తు నిచ్చెన జారీ క్రింద పడిపోవడంతో చెయ్యి విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాల పాలైన సంతోష్ గౌడ్ ను మంథని ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని రేని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.ఈత చెట్టు గీస్తు ప్రమాదవశాత్తు క్రిందపడి తీవ్ర గాయాల పాలైన సంతోష్ గౌడ్ ను ప్రభుత్వం ఆదుకోవాలని మల్లేపల్లి గీత కార్మిక సంఘం నాయకులు వేడుకుంటున్నారు.

# దోపిడీకి పాల్పడుతున్న నిషేధిత సంస్థ సభ్యులు

## ముగ్గురుని అరెస్ట్ చేసిన భద్రతా బలగాలు

**తెలుగు వెలుగు ఇంఫాల్,డిసెంబర్1**

దోపిడీలకు పాల్పడుతున్న వివిధ నిషేధ సంస్థలకు చెందిన ముగ్గురు సభ్యులు సహా ఏడుగురిని భద్రతా దళాలు అరెస్టు చేసినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కాప్మోంగ్ జిల్లాలోన్ని ÷కో అవుట్‌పోస్ట్‌లో నిర్వహించిన సాధారణ తనిఖీల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. వారి నుండి లెక్కచూపని రూ.57లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ నలుగురు ఉగ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నారని అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పీపుల్స్ రివల్యూషనరీ పార్టీ ఆఫ్ కాంగ్లీపాక్ (పిఆర్ఇపిఎకె)కి చెందిన ఒక సభ్యుడిని ఆదివారం ఇంఫాల్ వెస్ట్ జిల్లాలోని ఖగేంపల్లిలో అతని నివాసం నుండి అరెస్ట్ చేశారని అన్నారు. అతను వైద్యులు, ఆస్పత్రులు, స్కూల్ వ్యాన్ అసోసియేషన్‌లు, పాఠశాలలు, బేకరీ దుకాణాలు, జిమ్‌లపై దోపిడీకి పాల్పడ్డాడని తెలిపారు. నిషేధిత పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఇద్దరు క్రియాశీల సభ్యులను ఇంఫాల్ తూర్పు జిల్లాలోని కాంగ్లా స్థి మరియు తౌబాల్ జిల్లాలోని ఇంగౌరోక్ నుండి అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం డిసెంబర్ 2 2025

## పాఠశాలకు దగ్గరలో వైన్ షాప్ ఏర్పాటు

– చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ ఎస్సైకి బిఆర్ఎస్వి వినతి




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ** వేములవాడ పట్టణంలోని కోరుట్ల రోడ్ లో ఓ రెసిడెన్షియల్ పాఠశాలకు అతి సమీపంలో వైన్ షాప్ ఏర్పాటు చేస్తున్నారని, ఆ వైన్ షాప్ ఏర్పాటు ను ఆపాలని బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్సై కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పోతు అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా గుడి,బడి అనే తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా వైన్ షాపులు ఏర్పాటు చేస్తున్నారని, రాత్రులు విద్యార్థినిలు రోడ్లపై వెళ్లే క్రమంలో మందుబాబులు వీరంగం సృష్టించే ప్రమాదం ఉందని, వెంటనే ఎన్వోసీని రద్దుచేసి, వైన్ షాప్ ఏర్పాటు చేయకుండా చూడాలని లేనిపక్షంలో జిల్లా ఎస్పీని కలవడం జరుగుతుందని వినతిపత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల దిలీప్. రాకేష్,గూపు మధు,రాకేష్, శివ పాల్గొన్నారు.

## భగవద్గీత గీత 5,165 వ జయంతి సందర్భంగాభగవద్గీత గీత పుస్తకాలు పంపిణి



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 1**
భగవద్గీత గీత 5,165 వ జయంతి సందర్భంగా మంథని పట్టణంలోని విహెచ్పి ఆధ్వర్యంలో విహెచ్పి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ చేతుల మీదుగా భగవద్గీత తీసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమంలో విహెచ్పి మంథని ముత్తారం వైస్ ప్రెసిడెంట్ రావుల సతీష్ ,ప్రధాన కార్యదర్శి బత్తుల సత్యనారాయణ, సత్సంగ్ రాజమౌళి గౌడ్, వెంకటేశ్వర్లు ,బండారి ప్రసాద్ శ్రవణ్, గుండా శీను, రావికంటి రేణుక తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్పస్వామి ట్రస్టులో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

– బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఆది శ్రీనివాస్





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్ లో శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్మిస్తున్న బిల్డింగ్ నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రభుత్వపరంగా ఏమైనా సహాయ సహకారాలు కావాలంటే అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ట్రస్ట్ సభ్యులు కపిల్ శ్రీనివాస్,నూగూరి మహేష్, కూరగాయల శ్రీశైలం, పిల్లి శ్రీనివాస్, మునిష్ అయ్యప్ప దీక్షా స్వాములు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి చదరంగ పోటీలు.



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 1**
తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ జూనియర్ చదరంగ పోటీలు సోమవారం ముగిసాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భగత్ నగర్ చైతన్య యూత్ క్లబ్ లో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలు రెండు రోజులపాటు సాగాయి. ఈ పోటీలలో ఓపెన్ క్యాటగిరిలో కే సమర తేజ ప్రథమ స్థానం, కన్నం విశ్వనాథ్ ద్వితీయ స్థానం, విశ్వనాథ్ ప్రసాద్ తృతీయ స్థానం, ధోనే అక్షిత్ నాలుగవ స్థానం, తిరుపతి చారి ఐదవ స్థానాలు సాధించారు. నిర్వహించిన సమావేశానికి జీనియస్ చదరంగ అకాడమీ చైర్మన్ కంకటి కనకయ్య, చైతన్య క్లబ్ నిర్వాహకులు ధోని ఉపేంద్రనాథ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదరంగంతో ఎత్తుకు పైయేత్తువేసే ఆలోచన శక్తి మేం పొందుతుందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే చదరంగంలో శిక్షణ పొందుతే చురుకుగా ఉండి చదువులో రాణిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో పోటీల నిర్వాహకులు బొంతల ప్రవీణ్ కుమార్, వర్ధిని వెంకటరావు, పండుగ నాగరాజు, బత్తిని మధు, నూనె సాయి కృష్ణ, చదరంగా అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్, కోఆర్డినేటర్ సుజన్ కుమార్, చదరంగ కోచ్ లు అభిరామ్, రేవిక్, అరుణ్ ప్రభు, శ్రీ నిజ, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన ఎదురుగట్ల మాజీ సర్పంచ్ మైసయ్య

– కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుడ్ల మైసయ్య సుమారు 20 మందితో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యకులు వకుళాభరణం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సొయినేని

# బాధితుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ డే

– 27 ఫిర్యాదుల స్వీకరణ
– రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## స్థానిక సంస్థ బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి సర్పంచ్ అభ్యర్థులను గెలిచే విధంగా అందరం కృషి చేద్దాం

– నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి






**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 1**
ప్రభుత్వ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు.సోమవారం నాడు విద్యార్థి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం వెల్దుర్తి లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులతోసమావేశం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించి 17 శాతమే ఇచ్చిందని తమ ప్రభుత్వంలో 28 శాతం రిజర్వేషన్ ఇచ్చామని గుర్తు చేశారు.కార్యకర్తలు తనను కష్టపడి ఎమ్మెల్యేగా గెలిపించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్లువార్డుల అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వం తనుందని అధికార పార్టీ వాళ్లు భయబ్రాంతులకు గురి చేస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విసుగు చెందారని ఇప్పటికే నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో ఆ పార్టీకి సర్పంచ్ వార్డు మెంబర్ల పోటీకి అభ్యర్థులు దొరకడం లేదన్నారు. అభివృద్ధి పనులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని రోడ్లపనుల మరమ్మత్తులు నిర్లక్ష్యం వహిస్తుందని మెదక్ నుంచి పిల్లికోటాల్ వెల్దుర్తి మీదుగా అంతారం వరకు 60 కోట్లతో డబుల్ రోడ్డు మంజూరుకాగా 37 కోట్లతో శివంపేట మండలం పోతుల బోగుడవరకు డబుల్ రోడ్డు పనులు పూర్తయ్యాయని,మెదక్ నుండి వెల్దుర్తి వరకు గల రోడ్డుకు రిబీటీ కోసం పదిహేను కోట్లు వేరువేరుగానిధులు మంజూరుకాగా వాటికి పనుల నిర్వహణకు టెండర్లు జరగడంతో
పనులు నిలిచిపోయాయని ఆమె అన్నారు. ఇలాంటి సమస్యలను తీర్చాల్సిన అధికార పార్టీ నాయకులు తాము మంజూరు చేసిన పనులకు అనైతికంగా కొబ్బరికాయలు కొడుతూ ప్రారంభాలు చేస్తూ ఫోటోలకు ఫోజులిస్తున్నారని ఆమె మండిపడ్డారు.సమావేశంలో రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసిలు రమేష్ గౌడ్ మహేష్ గుప్త మాజీ ఎంపీపీ హరికృష్ణ మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి రమణ గౌడ్ మోహన్ రెడ్డి నర్సింలు శంకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ తోట నరసింహులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గాజులపల్లి సర్పంచి అభ్యర్థిగా బరిలో కారెంగుల సుధాకర్



**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 1**
పెద్దపల్లి జిల్లా మంథని మండలం గాజులపల్లి గ్రామ సర్పంచ్ గా ఇంతకు ముందు గెలిపించారని మళ్ళీ రెండవ సారి సర్పంచ్ అభ్యర్థి గా నేను పోటీ చేస్తున్నానని
ప్రజా సేవకుడుగా పనిచేస్తా ప్రజలే నా కుటుంబం ప్రజాసేవకే అంకితమని గాజులపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కారెంగుల సుధాకర్ అన్నారు
పెద్దపల్లి జిల్లా మంథని మండలం గాజులపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కారెంగుల సుధాకర్ మాట్లాడుతూ ఎప్పుడూ ప్రజా బలంతో ప్రజల మధ్యలో ఉంటున్నానని నాపై నమ్మకంతో నన్ను గాజులపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నిలబెడుతున్నటువంటి ప్రజానీకానికి ఒక ప్రజాసేవకుడిగా ఉంటూ ప్రజలే నా జీవితం ప్రజా లక్ష్యమే నా జీవితం అంటూ ఎవ్వరికి ఎలాంటి ఆపద వచ్చినా అన్నివేళలా మీకు ఉంటానంటూ రాజ్యాధికారం అనే స్వార్థం లేకుండా ప్రజలే నా దేవుళ్ళ ప్రజాసేవే కే అంకితం అనే నినాదంతో ముందుకు వస్తున్నానని అలాగే ప్రజలు మీరు నన్ను నమ్మి మీకు ఎలాంటి ఆపద వచ్చిన రాత్రి పగలు తేడా లేకుండా 108 కు ఫోన్ చేస్తే ఎలాగైతే మీకు అందుబాటులో ఉంటుందో అలాగే నాకు ఫోన్ చేయగానే నా కుటుంబం లాగా మీ ముందు ఉంటూ నా కుటుంబం అనే విధంగా ఆర్థికంగా కూడా ఆపదలో మిమ్మల్ని ఆదుకుంటానని చెప్తూ మీరు నా పైన నమ్మకంతో గెలిపిస్తారని ఆశీర్వదిస్తారని ఒక ప్రజా సేవకుడిలా ముందు వస్తానని గ్రామ అభివృద్ధి దయంగా ముందుకు కొనసాగుతానని ప్రభుత్వ అధికారుల నుండి కానీ ప్రజాప్రతినిధుల నుండి కానీ గ్రామం కోసం ఇలాంటి పనినైనా వారు అవునన్నా కాదన్నా తప్పకుండా గ్రామ సమస్యను పరిగ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే మీ గ్రామం సమస్యను నెరవేరుస్తానని మీరు ఆశీర్వదిస్తే గాజులపల్లి గ్రామాన్ని అన్నివిధాలుగా ముందుకు తీసుకెళ్తానని సుధాకర్ తెలిపారు.



## రెండవ విడత నామినేషన్ల పర్వం జోరు...

–బీఆర్ఎస్ నాయకుల్లో జోష్
–గెలుపు గుర్రాల వేటలో కాంగ్రెస్



**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికల నామినేషన్లు మొదటి విడత రెండవ విడత ప్రారంభం కావడంతో వివిధ రాజకీయ పార్టీల నాయకుల్లో అలజడి మొదలైంది. సంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ నుంచి యువకులకు సీనియర్లకు అవకాశం ఇస్తూ ఆ పార్టీ అధినేతలు భరోసా ఇవ్వడంతో నామినేషన్ల వేసుకుంటున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీలో మాత్రం ముసుకుల్లో గుద్దులాటలా కనిపిస్తుంది. ఏది ఏమైనాప్పటికీ ఆయా రాజ్య పార్టీల నాయకులు మాత్రం ఖచ్చితంగా గెలుపు మాదే అంటూ ధీమాలు వ్యక్తం చేస్తున్నారు. ఏ గ్రామంలో చూసిన ఆయా రాజకీయ పార్టీల నాయకుల చుట్టూ కార్యకర్తలు తిరుగుతా ఉన్నారు. సుక్క..ముక్క అనే రీతిలో వారి ఎత్తుగడలు వేసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా ఇప్పటికే ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతో ప్రజలు ఓట్లు వేస్తారా లేదా అనే భయములో అధికార పార్టీ నాయకులు ఉంటే మాత్రం సర్పంచ్ ఎన్నికలు నువ్వా.. నేనా అన్నట్టుగా తప్పదేమో అని పలువురు అంటున్నారు.




## హుజురాబాద్ అయ్యప్పస్వామి దేవాలయంలో నిత్య అన్నదానం ప్రారంభం.. జనవరి 10 వరకు నిరాటకంగా అన్న వితరణ.



హుజురాబాద్: కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని శ్రీ సంతోషిమాత, నవగ్రహ సహిత అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం ఒకటవ తేదీ నుండి వచ్చేనెల జనవరి 10వ తారీఖు వరకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించారు. అయ్యప్ప దేవాలయ నిర్వహణ కమిటీ నాయకులు దాతలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని శాస్త్రయుక్తంగా ప్రారంభించారు. మొదటి రోజు సుమారు 250 మంది అయ్యప్ప స్వాములు, భక్తులు భిక్ష ఆరగించారు. దాతలు అయ్యప్ప స్వాములకు బిక్ష పెట్టేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరిస్తే విజయవంతంగా కార్యక్రమాన్ని ప్రతి ఏడు కొనసాగించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు కొత్త అశోక్ రెడ్డి తెలిపారు. ఈ నిత్య అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప స్వాములు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని, దాతలు తోచిన సహాయం వస్తువు రూపేణ గాని ఆర్థికంగా గానీ చేసి అయ్యప్ప స్వామి కృపాకటాక్షనికి పాత్రులు కావాలని కోరారు.

# వరంగల్ లో నైపుణ్యాభివృద్ధి పథకాల అమలు, లోపాలపై - పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబరు 1**
వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సోమవారం లోక్‌సభలో వరంగల్ లో నైపుణ్యాభివృద్ధి పథకాల అమలుపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పి ఎం కె వి వై) కింద వరంగల్ జిల్లాలో జరుగుతున్న పనులపై ఎంపీ ప్రశ్నించారు. ప్రధానంగా శిక్షణా కేంద్రాల పని తీరు, మహిళలు%-%ఎస్సీ వర్గాలకు రిజర్వేషన్లు, పరిశ్రమల అనుసంధానం, ఉద్యోగావకాశాల ఫలితాలపై సమగ్ర వివరాలను ఎంపీ కోరారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ..పి ఎం కె వి వై ప్రారంభం నుంచి వరంగల్‌లో ఎనిమిది శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. కానీ ప్రస్తుతం అమలులో ఉన్న పి ఎం కె వి వై %-%4.0లో ఒక్క కేంద్రం కూడా పనిచేయకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. యువతకు తక్షణ శిక్షణ కోర్సులు లేకపోవడం వల్ల ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, ఎస్సీ వర్గాల కోసం పి ఎం కె వి వై-4.0లో ప్రత్యేక రిజర్వేషన్లు లేకపోవడం దురదృష్టకరం అని ఎంపీ విమర్శించారు. గతంలో 4,592 మంది ఎస్సీ అభ్యర్థులు శిక్షణ పొందగా 76% సర్టిఫికేషన్, 12,461 మంది మహిళలు శిక్షణ పొందగా 80% సర్టిఫికేషన్ ఉన్నప్పటికీ, ప్రస్తుత దశలో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వకపోవడం అన్యాయం అని అన్నారు. "బలహీన వర్గాల అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టాలని ఎంపీ డాక్టర్ కావ్య డిమాండ్ చేశారు. పరిశ్రమలతో ఒప్పందాల ద్వారా అప్రెంటిస్‌షిప్, ఆన్-జాబ్ ట్రైనింగ్ (ఓజేటి) వంటి అవకాశాలు ఉన్నప్పటికీ, 2015%-%2022 మధ్య శిక్షణ పొందిన 15,398 మంది అభ్యర్థుల్లో కేవలం 6,322 మందికి మాత్రమే ఉద్యోగాలు లభించడంతో ప్లేస్‌మెంట్ రేటు 41%కు పరిమితమైందని ఎంపీ విమర్శించారు. "ప్లేస్‌మెంట్ తర్వాత వేతనవృద్ధి, స్థిరమైన ఉపాధిపై సమర్థవంతమైన ట్రాకింగ్ ఉండాలి అని ఈ సందర్భంగా సూచించారు. ఈ మేరకు ఎంపీ డా. కడియం కావ్య గారు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి జయంత్ చౌధరీ సమాధానం ఇచ్చారు. పిఎంకె వి వై-4.0 లో రిజర్వేషన్లేమీ లేవని, కానీ కెరీర్ ఆధారిత ఓజేటి పై దృష్టి పెట్టామని తెలిపారు.అయితే డాక్టర్ కడియం కావ్య, వరంగల్ సామర్థ్యానికి తగినట్లుగా యువతను దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో యువతకు నైపుణ్యాలే భవిష్యత్తు" అంటూ సమస్య పరిష్కారం కొరకు తాను పోరాడుతానని స్పష్టం చేశారు.

# ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పీఆర్ ఓగా ఆదిరెడ్డి నియామకం



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 1**
హనుమకొండ సుబేదారిలో ని కాకతీయ విశ్వ విద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పౌర సంబంధాల అధికారిగా (పీఆర్ఓ) జర్నలిజం విభాగానికి చెందిన అధ్యాపకుడు రక్కిరెడ్డి ఆదిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డిని వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, జితేందర్, హరికుమార్, ఇతర అధ్యాపకులు అభినందించారు.

# నామినేషన్ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్, అధికారులు



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 1**
పరకాల మండలం కామారెడ్డి పల్లి, నాగారం లక్ష్మీపూర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో విమల, ఇతర అధికారులతో కలిసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సోమవారం పరిశీలించారు.
వేలేరు మండలంలోని మల్లికుదుర్ల, వేలేరు క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ల ప్రక్రియను హనుమకొండ జడ్పీ సీఈవో రవి , ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రావు తో కలిసి పరిశీలించారు. ఐనవోలు ఎంపీడీవో కార్యాలయంలో ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాల తనిఖీలపై అధికారులతో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత సమీక్షించారు. ఐనవోలులో ఎన్నికల వ్యయ పరిశీలకులు దేవేందర్ అధికారులతో సమావేశమయ్యారు.

# వరంగల్ ఇస్లామియా ఎడ్యుకేషన్ సొసైటీ ఎన్నికలు విజయవంతం

## » కొత్త కమిటీ ఎన్నిక






**తెలుగు వెలుగు వరంగల్, డిసెంబర్ 1**
వరంగల్ ఇస్లామియా ఎడ్యుకేషన్ సొసైటీ ఎన్నికలు శనివారం ఇస్లామియా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో సాఫీగా, శాంతియుతంగా నిర్వహించబడ్డాయి. 130 ఏళ్ల చరిత్రగల ఈ సొసైటీకి కొత్త కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా షేక్ బషీర్ అహ్మద్, వైస్ చైర్మన్‌గా ఎమ్.ఏ. బాసిత్ తాహిర్ బాధ్యతలు స్వీకరించారు. గవర్నింగ్ బాడీ సభ్యులుగా ముహమ్మద్ ఫరీదుద్దీన్ షరీఫ్,ముహమ్మద్ అలీదీన్ సంజరీ,ఖవాజా కరీమ్‌దీన్,చంద్,డాక్టర్ మాహ్మూద్ అహ్మద్, ముహమ్మద్ ఇక్బాల్ అలీలు ఎంపికయ్యారు.మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ముహమ్మద్ అంజద్ అలీ,ముహమ్మద్ జహూరు అహ్మద్,సైరాదు మైనుద్దీన్, ముహమ్మద్ ఖలీల్ అలీ, ముహమ్మద్ హుస్సేన్, ముహమ్మద్ మశూఖ్ అలీ,ముహమ్మద్ ముబ్బర్ అహ్మద్,ముహమ్మద్ నజీర్ అహ్మద్, కె.ఎమ్. నజీముద్దీన్,డాక్టర్ అబ్దుల్ ఖలిక్, ఎమ్.ఏ. వహీద్, ఖవాజా అజీముద్దీన్, ముహమ్మద్ దస్తీర్,షేక్ అహ్మద్ మసీయుద్దిన్ తదితరులు ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియను డాక్టర్ మీర్ కోక్స్ అలీ పర్యవేక్షించారు.సొసైటీ పరిధిలో ఉన్న ఇస్లామియా హై స్కూల్,ఇంటర్,డిగ్రీ,పీజీ కళాశాలలు,హాస్టల్,పబ్లిక్ స్కూల్ తదితర విద్యా సంస్థలు ప్రాంతంలో విశ్వసనీయతను పొందినవిగా సభ్యులు పేర్కొన్నారు.కొత్త కమిటీ విద్యా అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుందనే నమ్మకాన్ని సభ్యులు వ్యక్తం చేశారు.కార్యక్రమానికి సభ్యులు భారీ సంఖ్యలో హాజరై ఎన్నికలకు ప్రత్యేకతను చేకూర్చారు.

# సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన సద్దాం హుస్సేన్

» జన సంద్రోహంతో నామినేషన్ ర్యాలీ నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి సద్దాం హుస్సేన్
» యువనాయకత్వాన్ని ముందుకు తీసుకొస్తున్న వేలేరు గ్రామ ప్రజలు
» నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ కారం రాజిరెడ్డి





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 1**
స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో హన్మకొండ జిల్లా వేలేరు మండల కేంద్రానికి చెందిన సద్దాం హుస్సేన్ వేలేరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేయడం జరిగింది. అంతకుముందు వేలేరు గ్రామ ప్రజలు, నాయకులతో కలిసి భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో యువతకు చదువుకున్న వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని నేటి బాలలే రేపటి పౌరులుగా, భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే సత్తా యువకులకు మాత్రమే ఉంటుందని గ్రామపంచాయతీని అభివృద్ధి పతంలో తీసుకెళ్లడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా కింద మాత్రమే పనిచేశానని, నేను విద్యార్థి దశ నుండి రాజకీయాల్లోకి వచ్చానని గతంలో వార్డు మెంబర్గా గెలిచి ఉప సర్పంచ్ గా చేసినటువంటి అనుభవంతో నేడు సర్పంచ్ గా నామినేషన్ వేశానని అందుకు గ్రామ ప్రజలు నన్ను భారీ మెజార్టీతో వేలేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిపిస్తారని, పిలిస్తే పలికేలా ఎల్లవేళలా వేలేరు గ్రామ ప్రజలకి అందుబాటులో ఉంటానని, ప్రజాసేవ కోసం గ్రామభివృద్ధిలో పాలుపంచుకుంటానని తెలియజేయడం జరిగింది.ఈ నామినేషన్ కార్యక్రమంలో వేలేరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జుర్రు సంపత్, రెడ్డి సంఘం అధ్యక్షుడు పిన్నింటి తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు అక్కల శంకర్, కాయిత రాంరెడ్డి, మాజీ వార్డు సభ్యులు గుండు రమేష్, చాంద్ ఖాన్, బైరిఅనిల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగుల రణధీర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జెట్టి అరవింద్, మహిపాల్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్, యువ నాయకులు, కూరపాటి శ్రీకాంత్, అజయ్, శివ, కృపాసాగర్, అక్కల శ్రీకాంత్, జిల్లెల కుమార స్వామి, కొయ్యడ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళ సంఘాలు యువకులు వాణిజ్య, వ్యాపార వేత్తలు మేధావులు, సద్దాం హుస్సేన్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర మహోన్నతమైనది



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 1**
గ్రేటర్ వరంగల్ 58వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్మడి లోహిత దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో 3వ రోజు ను మహిళా విభాగం నేతృత్వంలో బతుకమ్మ వేడుకలను బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ కీలక భూమిక పోషించిందని అన్నారు.
మన నేల మన పండుగ మన అస్తిత్వం కోణంలో బతుకమ్మ పండగ విశ్వవ్యాప్తమైందని తెలిపారు. ప్రకృతిని కొలిచే పండుగ బతుకమ్మ అని తెలిపారు. కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో మన పండుగలకు, బతుకమ్మకు విశేషమైన ప్రాధాన్యం, మహిళలకు బతుకమ్మ చీరలను అందించడం జరిగిందని వివరించారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలల్లో మన పండుగలను పట్టించుకోకపోవడం, బతుకమ్మ చీరలు బంద్ అయ్యాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ మహిళా కమిటీ అధ్యక్షురాల్లు మూగల విజయ, కొంతం విజయలక్ష్మి, నాయిని సరస్వతి, ఎరుకొండ హైమావతి, జోసఫ్ పూర్ణిమ, కర్రు రజిత, కుమ్మరి లలిత, పి శ్వేతా రెడ్డి, జన్ను విజయ లక్ష్మీ, నీరటి పావని, నాయకురాల్లు జ్యోతి, దేవమ్మ, ఎస్ సులోచన, రాధ, తస్లిమ్ తదితరులు పాల్గొన్నారు

# వడ్డేపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉంచుతా..







» ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయి..
» పదేళ్ల పాలకుల ఇంటి చుట్టూ ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి పనులు..
» 1.65 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే నాయిని..

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 1**
ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వడ్డేపల్లి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున 60 వ డివిజన్ వడ్డేపల్లిలోనో ముదిరాజ్ కాలనీ,ముస్లిం కాలనీలోని ఎస్బిహెచ్ బ్యాంక్ కాలనీలో సుమారు రూ. 1.65 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు,సీసీ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన పూర్తి అయినా సీసీ రోడ్లను ప్రారంభించారు. ఆయా కాలనీలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే నాయిని, స్థానిక ప్రజలను,కాలనీ పెద్దలను మమేకం చేస్తూ పర్యటన చేశారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అడిగిన వెంటనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు. ఎక్కడ కూడా అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి ముఖ్యమైన ఎజెండా గా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.కొన్ని ప్రాంతాల్లో ప్రజల సహాయ సహకారాలు అవసరమని కొద్దిపాటి ఓర్పుకు అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయని గుర్తు చేశారు.ఇప్పటికే 70-80 శాతం మేర పనులు పూర్తయ్యాయని రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.పదేళ్లు అధికారంలో ఉండి వడ్డేపల్లిలో కనీస అభివృద్ధి పనులు చేయకపోవడం వారి అసమర్థతకు నిదర్శనం అని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అనతికాలంలోనే మాజీ ప్రతినిధులు కాలనీలను సైతం అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్,మాజీ కార్పొరేటర్ నాగరాజు,దివిజన్ అధ్యక్షులు పున్నం,నాయకులు సమ్మయ్య,సుధాకర్,రవీందర్,వేరీ,విజయ్,నవీన్ అధికారులు, కాలని పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీలంకపై విరుచుకుపడ్డ దిత్వా తుఫాన్

## ఇప్పటికే 334 మంది మృతి...మరో 370మంది గల్లంతు

**తెలుగు వెలుగు కొలంబో,డిసెంబర్1**
దిత్వా తుపాను శ్రీలంకపై విరుచుకుపడింది. తుపాను ప్రభావంతో ఇప్పటివరకు సుమారు 334మంది మరణించినట్లు అధికారులు సోమవారం తెలిపారు. మరో 370మంది గల్లంతయ్యారని అన్నారు. బదుల్లా, నువారా, ఎలియా మరియు మటలే జిల్లాల్లో ఆదివారం అధిక సంఖ్యలో మరణాలు నమోదయ్యాయని అన్నారు. కొండచరియలు విరిగిపడటంతో పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయారని అన్నారు. సుమారు 11లక్షలకు పైగా ప్రజలు తుపానుతో తీవ్రంగా ప్రభావితమయ్యారని, సుమారు 2 లక్షలమంది నిరాశ్రయులయ్యారని విపత్తు నిర్వహణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. దిత్వా తుఫాను కారణంగా శ్రీలంకలోని అనేక జిల్లాల్లో రికార్డు స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయని, పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయని వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నిషేధిత జోన్‌లో చిక్కుకున్న ప్రయాణికులను తరలించేందుకు తమ హెలికాప్టర్లు శ్రీలంక అధికారులతో కలిసి హైబ్రిడ్ రెస్క్యూ మిషన్ చేపట్టాయని భారత వైమానిక దళం తెలిపింది. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకె తెలిపారు.

తెలుగు-వెలుగు

మంగళవారం డిసెంబర్ 2 2025

# గడిసింగాపూర్ లో బిఆర్ఎస్ పార్టీకి షాక్

### జి.వెంకట్ రాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున చేరికలు





**పరిగి తెలుగు వెలుగు డిసెంబర్ 1**

పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో సోమవారం పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు జి.వెంకట రాములు ఆధ్వర్యంలో బేగారి యాదయ్య ,బేగరి రాములు, గోధుమ గడ్డ నరసింహులు,గోధుమ గడ్డ అలివేలు భర్త నర్సింలు, గోధుమ గడ్డ లక్ష్మి ,ముళ్ళ యాదయ్య (మాజీ వార్డు సభ్యుడు) మాదిగ శేఖర్, బుషి నర్సింలు, మసన్ అంజయ్య, మసన్ రాములు, మసన్ శ్రీనివాస్, కిష్టాపురం మహిపాల్, కిష్టాపురం నరసింహు, ఎర్రోళ్ల యాదయ్య, ఎర్రోళ్ల మహేష్ ,పగిడియాల మల్లేష్ కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి.ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి మాణిక్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయిన శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, నబి, ముళ్ళ వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, పెంటారెడ్డి, జనార్ధన్,నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరుడు కిష్టయ్యకు ఘనంగా నివాళులు

**తెలుగు వెలుగు /పరిగి/ డిసెంబర్ 1**



తెలంగాణ రాష్ట్ర సాధన మలి దశ ఉద్యమ తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి కార్యక్రమాన్ని జేఏసీ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సోమవారం పరిగి మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ మలి దశ ఉద్యమంలో భాగంగా కానిస్టేబుల్ కిష్టయ్య తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన తుపాకీతో కాల్చుకొని ఆత్మార్పణ చేసుకోవడం జరిగింది తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో తొలి అమరుడిగా ప్రభుత్వం గుర్తించాలని ట్యాంక్ బండ్ పై కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పరిగి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు దోమ రామచంద్రయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి దవాఖాన కృష్ణయ్య ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి దేశమోని మాణిక్యం ముదిరాజ్,పరిగి పట్టణ అధ్యక్షుడు దోమ శ్రీశైలం ముదిరాజ్, ముదిరాజ్ సంఘం, ప్రజా సంఘాలు బీసీ సంఘాల నాయకులు పర్షమొని బాబయ్య ముదిరాజ్,బాబు ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, జాపరి నారాయణ ముదిరాజ్, జనార్దన్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, ఆర్. వెంకటేష్ ముదిరాజ్, అంజి ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, రమేష్ చారి,డి యాదయ్య, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సంఘటనాత్మక కార్యశాల సమావేశం లో పాల్గొన్న మారుతి కిరణ్ బూనేటి

**తెలుగు వెలుగు డిసెంబర్ 1**





కందుకూరు మండలం సరస్వతి గూడ లోని అరణ్య రిసార్ట్స్ లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సంఘటనాత్మక కార్యశాల రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి. ఈ సమావేశంలో జాతీయ సంఘటనా ప్రధాన కార్యదర్శి B.L సంతోష్ జీ,జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ జీ, కేంద్రమంత్రి వర్యులు కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, స్టేట్ ఇంచార్జి అభయ్ పాటిల్ జీ, జాతీయ అధికార ప్రతినిధి డా" సమ్బిత్ పాత్రా జీ, రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ పాల్గొనీ సమావేశం ఉద్దేశించి పార్టీని తెలంగాణలో మరింత బలోపేతం చేయడం,బూత్ స్థాయి కార్య కలాపాలను విస్తరించడం స్థానిక ఎన్నికలు వివిధ అంశాలపై మార్గదర్శనం చేయడం జరిగింది.

# ప్రశాంతంగా ఎన్నికల నామినేషన్ జోరు కొనసాగింది

ప్రచురణార్థం



**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి మెదక్ 01 డిసెంబర్ 2025**

2వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికలు%-%2025లో నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా, ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం ఆయన చేగుంట ఎంపీడీవో కార్యాలయంలో కార్యాలయంలో నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణ, రికార్డు నమోదు, సాంకేతిక సౌకర్యాలు, అభ్యర్థుల సౌకర్యాల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ లో నామినేషన్ నమోదులు తేది, సమయం, క్రమ సంఖ్యను పరిశీలించారు. రెండో విడతకు మంగళవారం నామినేషన్ దాఖలు కోసం చివరి రోజుకావడంతో అధిక సంఖ్యలో అభ్యర్థులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రిటర్నింగ్ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

అభ్యర్థుల వివరాలను తక్షణమే టి పోల్ లో అప్లోడ్ చేయాలని, అప్లోడ్ ప్రక్రియలో ఎటువంటి అంతరాయం లేకుండా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతీ దశను బాధ్యతతో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో సంబంధిత ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట

### ఎయిడ్స్ అవగాహన సదస్సు




**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి డిసెంబర్ 1**

లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో తేదీ 01డిసెంబర్ 2025 రోజున ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా చేగుంట లోని స్థానిక శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ..ఈ సదస్సులో ఎయిడ్స్ సంక్రమించే మార్గాలు వాటిని నిర్మూలించే విధానాలు విద్యార్థి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించడం జరిగింది .అలాగే విద్యార్థులు కూడా ఈ వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారి ఉపన్యాసాలతో వివరించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శంభుని శ్రీనివాస్ క్లబ్ సెక్రటరీ పులబోయిన నాగరాజు ,క్లబ్ డి.ఎస్ ద్యావ లింగమూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ ద్యావ రేణుక లింగమూర్తి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## ముందున్న పాలకుల చేతిలో బ్రష్టు పట్టిన గ్రామన్ని శుద్ధి చేసేందుకు సర్పంచ్ గా నామినేషన్ పత్రాలను దాకలు చేసిన శ్రీధర్

### వచ్చిన పన్ను లక్షల్లో చేసిన అభివృద్ధి సున్నా



**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి డిసెంబర్ 1**

చేగుంట స్థానిక సంస్థలు ఎన్నికల భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాన్ని దాఖలు చేసిన వెంకటేశం గారి శ్రీధర్ నన్ను గెలిపిస్తే అనంతసాగర్ గ్రామాని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా అన్నారు. గ్రామాన్ని ఇంతకు ముందున్న పాలకుల చేతిలో బ్రష్టు పట్టిందన్నారు గ్రామానికి లక్షల్లో డబ్బులు వచ్చాయి మరి అభివృద్ధి శూన్యం నేను గెలిచాక ముందు తరాలకు అన్ని సమాకూర్చే విదంగా మరింతగా అభివృద్ధి చేసి నెంబర్ వన్ గ్రామ పంచాయితీ గా తీర్చిదిద్దటమే తమ కర్తవ్యమన్నారు. గ్రామ అభివృద్ధికి విశ్వాస సేవలు అందిస్తానని, గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను అతి తొందరలోనే తీరుస్తానని, గ్రామం లో ఉన్న యువతకు, ఉపాధి సౌకర్యాలు కల్పిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు, మీ ఓటు అమూల్యమైనది దానిని డబ్బుకు వేయకూడదన్నారు.

## మేడారం సర్పంచి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన- మేడారంవీరు పాలు (బ్రహ్మన్న )

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 01**





పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం గ్రామంలోని మేడారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మేడారం వీర్ పాల్( బ్రహ్మన్న ) ప్రజాబలంతో ర్యాలీగా ప్రజల మధ్యలో కాలినడకతో వెళుతూ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది . ఈ సందర్భంగా బీర్ పాల్ బ్రాహ్మణ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను మేడారం గ్రామపంచాయతీ అభ్యర్థిగా నిలబెడుతున్నటువంటి ప్రజానీకానికి ఒక ప్రజాసేవకుడిగా ఉంటూ ప్రజలే నా జీవితం ప్రజా లక్ష్యమే నా జీవితం అంటూ ఎవ్వరికి ఎలాంటి ఆపద వచ్చినా అన్నివేళలా మీకు ఉంటానంటూ రాజ్యాధికారం అనే స్వార్థం లేకుండా ప్రజలే నా దేవుళ్ళు ప్రజాసేవే కే అంకితం అనే నినాదంతో ముందుకు వస్తున్నానని అలాగే ప్రజలు మీరు నన్ను నమ్మి మీకు ఎలాంటి ఆపద వచ్చిన రాత్రి పగలు తేడా లేకుండా 108 కు ఫోన్ చేస్తే ఎలాగైతే మీకు అందుబాటులో ఉంటుందో అలాగే నాకు ఫోన్ చేయగానే నా కుటుంబం లాగా మీ ముందు ఉంటూ నా కుటుంబం అనే విధంగా ఆర్థికంగా కూడా ఆపదలో మిమ్మల్ని ఆదుకుంటానని చెప్తూ మీరు నా పైన నమ్మకంతో గెలిపిస్తారని ఆశీర్వదిస్తారని ఒక ప్రజా సేవకుడిలా ముందు వస్తానని గ్రామ అభివృద్ధి దయంగా ముందుకు కొనసాగుతానని ప్రభుత్వ అధికారుల నుండి కానీ ప్రజాప్రతినిధుల నుండి కానీ గ్రామం కోసం ఇలాంటి పనినైనా వారు అవునన్నా కాదన్నా తప్పకుండా గ్రామ సమస్యను పరిగ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే మీ గ్రామం సమస్యను నెరవేరుస్తానని మేడారం వీరప్పలాల్ బ్రహ్మన్న తెలిపారు.

## మెదక్ జిల్లా నార్సింగ్ మండల జడ్పీటిసి బరిలో ఉబ్బరి గాళ్ళ రవీందర్

**తెలుగు వెలుగు వెల్దుర్తి**
**మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 1**



మెదక్ జిల్లా నార్సింగ్ మండల జడ్పీటిసి బరిలో ఉబ్బరి గాళ్ళ రవీందర్ కాంగ్రెస్ పార్టీ అండదండలతో జెడ్పీటిసి బరిలో నిలువనున్నారు, సౌమ్యుడు కాంగ్రెస్ పార్టీ వీర విధేయుడైన రవీందర్ మండలంలోని మౌలిక వసతుల ఏర్పాటు, పేద ప్రజల సమస్యల పట్ల గ్రంథం కృషి చేస్తానని, పార్టీలకు అతీతంగా ప్రజా సేవ చేస్తానని కాంగ్రెస్ అధిష్టానం అండదండలున్న రవీందర్ తెలియజేశారు, పింఛన్లు, రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ లు పేద ప్రజలకు వచ్చేలా కృషి చేస్తానని, మండలంలో డ్రైనేజ్ సమస్యలపై, తాగునీరు సమస్యలపై, సత్వర చర్యలు తీసుకుంటానని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుస్తానని రవీందర్ తెలియజేశారు రాబోయే ఎలక్షన్లలో ప్రజలు ఆశీర్వాదంతో జడ్పీటిసి బరిలో నిల్చుంటున్నానని తనని ఆశీర్వదించాలని రవీందర్ ప్రజలను వేడుకుంటున్నాడు, ప్రతిక్షణం ప్రజా శ్రేయస్ కోసం పాటుపడతానని అతను తెలియజేశాడు.

## ఎంపీడీఓ కార్యాలయాలు, ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ తనిఖీ చేసిన వ్యయ పరిశీలకులు

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పలు ఎంపీడీఓ కార్యాలయాలు, ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ లను ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ సోమవారం తనిఖీ చేశారు. రుద్రంగి ఎంపీడీఓ కార్యాలయం, ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చందుర్తి, వేములవాడ అర్బన్, రూరల్ ఎంపీడీఓ కార్యాలయాలు పరిశీలించి, సహాయ వ్యయ పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ అధికారి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అందోలు తాలుకా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో సత్తా చాటిన జోగిపేట- అందోలు టీమ్ లు



### -పోటీలో పాల్గొన్న 32 కబడ్డి టీమ్ లు
### -ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు

**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**

జోగిపేట పట్టణంలో గత రెండు రోజులుగాఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన అనిల్ స్మారక అందోలు తాలుకలుస్తాయి కబడ్డీ టోర్నమెంట్ లో మొత్తం 32 జట్లు పాల్గొనగా అందులో మొదటి స్థానంలో అనిల్ ఫ్రెండ్స్ (జోగిపేట), రెండవ స్థానంలో న్యూయో రాక్ స్టార్ (అందోలు) టీమ్ లు నిలిచాయి. గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవాకి మాజీ కౌన్సిలర్ చిట్టబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమేనని ఓడిపోయామని బాధ పెట్టుకోకుండా ముందుకు నడవాలన్నారు. ముఖ్యంగా క్రీడలు శరీర దారుడ్యానికి ఉపయోగపడతాయని, ఆటలు ఆడడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నారు. గత కొన్ని ఏళ్లుగా కబడ్డీ కోచ్ గా వ్యవహరిస్తూ ప్రోత్సహిస్తున్న జుట్టు వరప్రసాద్ ను ఆయన అభినందించారు. ఈ మైదానంలో నేర్చుకున్న వారు జిల్లాతో పాటు జాతీయ స్థాయికి వెళ్లడం గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులకు క్రీడా కిట్లను అందజేశారు.

తెలుగు-వెలుగు

మంగళవారం డిసెంబర్ 2 2025

# తిమ్మాపురం గ్రామ అభివృద్ధి కై సర్పంచ్ గా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

- భూ నిర్వాసితులకు అండగా
- సర్పంచ్ అభ్యర్థి ఎడ్ల వెంకట్ రెడ్డి
- వేల మంది ఓటరు మహాశాయులతో
- నామినేషన్ దాఖలు





భువనగిరి,మండలం లోని తిమ్మాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా,భువనగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆశీర్వాదం తో తిమ్మాపురం నుండి,వేల మంది ఓటరు మహాశా యులతో గ్రామ పెద్దలతో కలిసి ర్యాలీగా బయలు దేరి వడ పర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు నామినేషన్ వేసిన అనంతరం,ఈ సందర్బంగా సర్పంచ్ అభ్యర్థి, ఎడ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతు తిమ్మాపురం,గ్రామం మొత్తం ముంపునకు గురి అయిందని చాలా,మంది నిరుపేద సన్నకారు, రైతుల భూములు నృసింహ, బస్వాపూర్ ప్రాజెక్ట్ లో పోయిందని అన్నారు.ఇప్పటివరకు ప్రభుత్వం ఆదుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు అండగా ఉంటూ ప్రభుత్వం తో మాట్లాడి నిధులు మంజూరు చేయించడం తన బాధ్యత అన్నారు.అదే విధంగా తిమ్మాపురం గ్రామం లో రోడ్లు డ్రైనేజ్,వ్యవస్థ,వీధి లైట్లు లేక ప్రజలు అవస్థలు పడడం చూసి చలించ లేక ఊరి అభివృద్ధి కొరకు మీ అందరి సహకారం దీవెనలతో నేడు సర్పంచ్ గా నామినేషన్ వేయడం జరిగిందిని అన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ గా ఒక్కసారి నాకు అవకాశం ఇచ్చి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఖచ్చితంగా ఊరు అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని అన్నారు.ఈ నామినేషన్ ర్యాలీ లో ఓటర్లు,మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమకాళ్ళుతో యాభైమందిని నడిపించిన రోటరీక్లబ్

- మహబూబాబాద్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కృత్రిమకాళ్ల మెగాక్యాంపు



మహబూబాబాద్ రోటరీక్లబ్ ఆద్వర్యంలో కృత్రిమకాళ్ళ మెగాక్యాంపును నిర్వహించారు. ఆదివారం స్థానిక వికాస్ కాలేజీలో జరిగిన ఈ కార్యక్రమనికి క్లబ్ అధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఖమ్మం రోటరీక్లబ్ సెక్రెటరీ దొడ్డపనేని సాంబశివరావు, మహబూబాబాద్ రోటరీక్లబ్ వ్యవస్థాపకులు మాలె నాగేశ్వరరావు, సీనియర్ రొటేరియన్లు, వద్దుల సురేందర్ రెడ్డి, బిక్కి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కాళ్ళు, పాదాలు కోల్పోయిన వారికి ఈమెగాక్యాంపు ద్వారా కృత్రిమ కాళ్ళు అమరుస్తున్నామని అన్నాడు. అమెరికాలోని ఏకం స్వచ్ఛందసంస్థ ఆర్థిక సహాయం, ఖమ్మం రోటరీక్లబ్ ట్రస్ట్ సహకారంతో మహబూబాబాద్ రోటరీక్లబ్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చిన యాభైమందికి కాళ్లకు సంబంధించి కొలతలు తీసుకున్నామని వచ్చే పక్షం రోజుల్లో కాళ్ళు అమరుస్తామని అన్నాడు. ప్రజాహిత కార్యక్రమాలు చెయ్యడంలో మహబూబాబాద్ క్లబ్ సేవలు మరువలేమన్నారు. ఈక్యాంపు ద్వారా ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన మహబూబాబాద్ రోటరీక్లబ్ ను అభినందించారు.

ఇంకా ఈకార్యక్రమంలో మహబూబాబాద్ రోటరీక్లబ్ సెక్రెటరీ జంగాల విజయ్ కుమార్, ట్రెజరర్ శంతన్ రామరాజు, కొడారి నాగేందర్, సాధు మహిపాల్ రెడ్డి, బొల్లం శ్రీనివాస్, ముల్లంగి మోహన్ రెడ్డి, బొనగిరి గిరిధర్ గుప్తా, వల్లాల రమేష్, తోడేటి వెంకన్న, లక్ష్మీ నర్సింహారావు, జంగాల మంగపతి రావు, జంగాల నర్సింహారావు,, వనమాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా వైన్ షాప్ ప్రారంభం...



ఎల్లారెడ్డిపేట గ్రామంలో నూతనంగా ఏర్పడిన వైన్ షాప్,నిత్యం ప్రయాణికులు ప్రయాణిస్తూ ఉంటారు. మహిళలు చిన్నపిల్లలు వెళ్లే దారి, చుట్టుపక్కల నివాసం ఉంటారు. రోడ్డు బ్లాక్ అయ్యే అవకాశం ఉంది. నిత్యం నారాయణపూర్ నుండి ఎల్లారెడ్డిపేటకు వచ్చే ప్రతి ఒక్కరూ ఇదే మార్గం నుండి రావాల్సి ఉంటుంది. ప్రతి ఆటోలు బైకులు ప్రయాణికులు ఇదే మార్గంలో నడుస్తా ఉంటారు. ప్రమాదాలు జరుగుతే ఎవరు బాధ్యులు అని ప్రశ్నిస్తున్న స్థానికులు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు పర్మిషన్ ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటి, ఇక్కడే రెడ్డి సంఘం చర్చా మండలి ఉంది ఇందులో పెళ్లిళ్లు కూడా జరుగుతాయి సమీపంలో పాలకేంద్రం కూడా ఉంది ప్రతిరోజు అక్కడికి సాయంత్రం పూట అందరూ వస్తా ఉంటారు ఎవరికైనా ప్రమాదం జరుగుతే బాధ్యత వహించాల్సింది ఎవరు, ఆప్కారి అధికారులకు, ఎమ్మార్వోకు సైతం ఫిర్యాదు చేశారు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని స్థానికులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి పరిమిషన్ లేకుండా పర్మిట్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం వెనకాల ఉన్నది ఎవరు, ఇక్కడ ఈ వైన్ షాప్ నడవడం వల్ల అనేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందువలన సంబంధిత అధికారులు చర్యలు తీసుకోనట్లయితే భవిష్యత్తులో అనేక సంఘటనలు దారి తీసే అవకాశం ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా జిల్లా నియంత్రణ యూనిట్ డిఎంహెచ్వో ఎయిడ్స్ దినోత్సవం...





ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా జిల్లా నియంత్రణ యూనిట్ మరియు డిఎంహెచ్వో డాక్టర్ మనోహర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ యువత హెచ్ఐవి ఎయిడ్స్పైన అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగ మారక ద్రవ్యాల బారిన పడకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఈ ఎయిడ్స్ వ్యాధి 90% సురక్షితం కానీ లైంగిక సంబంధాల వల్లనే వస్తుందని అన్నారు ఈ వ్యాధి బారిన పడిన వారు ఎయిడ్స్ గురించి చెప్పుకోకపోవడం వల్లనే ప్రాణాలు కోల్పోతున్నారని ఈ వ్యాధి గురించి ప్రతి ఒక్కరూ చర్చించుకోవాల్సిన అవసరం ఉందని తద్వారా అవగాహన కలుగుతుందని అన్నారు మరియు హెచ్ఐవి చికిత్స తీసుకోలేని వారందరికీ ప్రభుత్వం తరఫున ఆసరా పింఛన్లు కూడా అందజేస్తున్నారు అని తెలియజేశారు ఐ సి టి సి సెంటర్లు, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెచ్ఐవి/ఎయిడ్స్ పరీక్షలు మరియు కౌన్సిలింగ్ చేస్తారని తెలియజేశారు. ప్రసంగా అనంతరం ఉత్తమ సేవలు అందించిన వారికి అడిషనల్ కలెక్టర్ గారి చే ప్రశంస పత్రాలు ముమెంటోలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, యశోద, రామకృష్ణ, డిటిఓ డాక్టర్ వీణ , పి ఓ పి ఓ టి టి డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ఐఎంఏ ప్రెసిడెంట్, సాయి శ్రీనివాస్ న్యాయ సేవా సంస్థ, నీలిమ, కాలేజీ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు, స్పీడ్ సంస్థ సిబ్బంది, ఐ సి టి సి కౌన్సిలర్స్, హెల్తి , ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్ధదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## మల్కాజిగిరిలో బహుజన కులాల నాయకుల నిరసన



**మేడ్చల్ మల్కాజిగిరి,01 డిసెంబర్, తెలుగు వెలుగు**

నల్లగొండ జిల్లా, తిప్పర్తి మండలం, ఎల్లమ్మ గూడెం గ్రామంలో బహుజన కులాలకు సంబంధించిన మామిడి యాదగిరి యాదవ్ అనే వ్యక్తి భార్య సర్పంచ్ నామినేషన్ వేయొద్దని, ఆమె భర్త అయిన మామిడి యాదగిరి యాదవ్ ను కిడ్నాప్ చేసి చిత్రహింసలు పెట్టిన ఉన్నత వర్గానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేయాలని, బిసి వ్యక్తి పై చేసిన దాడిని, దౌర్జన్యాన్ని తీవ్రంగా నిరసిస్తూ, ఖండిస్తూ బహుజన కులాల చైతన్య వేదిక మల్కాజిగిరి బహుజన కులాల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం మల్కాజిగిరి నియోజకవర్గం, వినాయకనగర్ చౌరస్తా లో నిరసన చేపట్టి బహుజనుల పై దౌర్జన్యం చేసిన వారి ప్లకార్డులను కాల్చివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజనులు వగ్గు చంద్రశేఖర్ రావు కురుమ, పూలపల్లి సుందర్ యాదవ్, రమేష్ గౌడ్, కరణం గోపి, కిరణ్ రజక, రాము యాదవ్, కాసర్ల నాగరాజు రజక, అప్పాల శ్రీనివాస్ పటేల్, జోగు శ్రీనివాస్ కురుమ, గౌతమ్ రాజ్ మాదిగ, సంతోష్ కుమ్మరి, రాజు గౌడ్, హరి కృష్ణ యాదవ్, మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని సందర్శించి ఓపీ రిజిస్టర్ లు పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే





**జగిత్యాల డిసెంబర్ 01 తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి**

జగిత్యాల పట్టణ 11 వ వార్డులో 11 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల పట్టణ 11వ వార్డులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గాంధీనగర్ ను సందర్శించి ఓపీ రిజిస్టర్ పరిశీలించి,మందులు,ల్యాబ్ రిపోర్టులు సదుపాయాలు వివరాలు అడిగి తెలుసుకునీ,

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వ్యాధిగ్రస్తులకు,ప్రజలకు నిత్యం ఎయిడ్స్ వ్యాధి పై తీసుకుంటున్న అవగాహన చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ ను సందర్శించి మౌలిక సదుపాయాలు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని,సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ ఆనంద్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ కౌన్సిలర్ లు బాలే శంకర్,డిష్ జగన్ పంబల రాము,పద్మావతి పవన్,నాయకులు దుమాల రాజ్ కుమార్,శరత్ రావు,పోతునుక మహేష్, ఉప్పరీ రెడ్డి,నక్క గంగాధర్ శ్రీనివాస్,రాజేష్,శ్యామ్, క్రాంతి,సంకే మహేష్, మున్సిపల్ సిబ్బంది,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.01) తెలుగు వెలుగు**

ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన పూర్వ విద్యార్థి విద్యార్థులు ఘట్కేసర్ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరాలను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకుల్ ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివ ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యేలకు సోమవారం నాడు 206 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

తెలుగు-వెలుగు

మంగళవారం డిసెంబర్ 2 2025

# ఎన్నికల ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలి

**●జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**





రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు ఎన్నికల అధికారి, మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారి శంకర్ లతో కలిసి 1వ విడత, 3వ విడత స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ, బ్యాలెట్ నిర్వహణ, పోలింగ్, కౌంటింగ్ అంశాలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ అనంతరం పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలు, ఏర్పాట్ల పరిశీలన, బ్యాలెట్ పేపర్ల నిర్వహణ, పోలింగ్ రోజున అవసరమైన ఏర్పాట్లు, కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ, అధికారులు, సిబ్బందికి ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హులైన అభ్యర్థుల ఎంపిక, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, పోలింగ్, కౌంటింగ్ సమయంలో పాటించవలసిన నియమాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ అనంతరం స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల బాధ్యత ఉంటుందని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ సమయంలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు హరి ప్రసాద్, మధు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కందాడి దేవేందర్ రెడ్డి మృతికి సంతాపం తెలిపిన సిపిఎం జిల్లా కమిటీ





మండల సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కందాడి దేవేందర్ రెడ్డి అకాల మృతికి సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున జోహార్లు తెలియజేస్తూ సంతాపాన్ని ప్రకటిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ తెలియజేశారు.సోమవారం బీబీనగర్ మండల పరిధిలోని అన్నంపట్ల గ్రామంలో మృతిచెందిన సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి భౌతిక గాయానికి సిపిఎం బీబీనగర్ మండల కమిటీ,జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఎర్రజెండా కప్పి ఘనమైన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ కందాడి దేవేందర్ రెడ్డి సిపిఎం,సిఐటియు నాయకుడిగా అనేక ప్రజా ఉద్యమాలలో ముందుండి పని చేశారని అన్నారు.బీబీనగర్ మండల కేంద్రంలోని బాంబినో కంపనీ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా,అధ్యక్షులుగా,స్టెర్లింగ్ స్టోనెక్స్ యూనియన్ వర్కింగ్ ప్రసిడెంట్ గా ఇతర కంపనీ కార్మికుల సమస్యలపై,కార్మిక చట్టాలను అమలు చేయాలని,కనీస వేతనాలు అమలు చేయాలని,నివాస ప్రాంతాల్లో కార్మికుల సరైన వసతులు కల్పించాలని అనేక సమరశీల ఉద్యమాలు నడిపిన దాంట్లో వారి పాత్ర గొప్పదని అన్నారు.బీబీనగర్ మండల కేంద్రంలో వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం వచ్చిన ప్రతి పేదవారికి ఇండ్లు,ఇళ్ల స్థలాల కావాలని జరిగిన పోరాటంలో వారి పాత్ర గొప్పదని అందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు.ఈ ప్రాంత రైతులకు సాగునీటి కోసం మరియు వ్యవసాయ కూలీల కూలి రేట్ల పెంపు కోసం,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం,ఈ ప్రాంతంలో నివసిస్తున్న యువతీ యువకులకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగాలు కావాలని అనేక పోరాటాలు జరిగినదాంట్లో దేవేందర్ రెడ్డి ముందుండి పని చేశారని అన్నారు.అన్నంపట్ల గ్రామ మాజీ సర్పంచ్ గా గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం కూడా పాటుపడ్డాడని తెలిపారు.వారి అకాల మృతి ఈ ప్రాంత ప్రజా ఉద్యమాలకు,కార్మిక వర్గానికి తీరని లోటని పేర్కొన్నారు.వారి ఆశయాల సాధన కోసం ప్రతి కామ్రేడ్ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, బట్టుపల్లి అనురాధ,సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,ఐలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొల్లెపల్లి కుమార్,మామిడి వెంకట్ రెడ్డి,పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొట్ట యాదమ్మ,యుటిఎఫ్ జిల్లా నాయకులు సిలువేరు మహేష్,ఐలు జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్,సిపిఎం మండల నాయకులు బండారి శ్రీరాములు,ఓవల్దాసు హరికృష్ణ ,మునీశ్వర్ రెడ్డి,అంజయ్య,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ కిష్టయ్య వర్ధంతి

**●తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన ముదిరాజ్ సంఘం నాయకులు.....**



తెలంగాణ తొలి అమరుడు పోలీసు కిష్టయ్య ముదిరాజ్ కు ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని అమర వీరుల స్తూపం వద్ద సోమవారం ఘనంగా నివాళులర్పించారు. కిష్టయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 డిసెంబర్ 29వ తేదీన కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంలో ఆ దీక్ష భగ్నం చేయడానికి ఆనాడు ఉన్న ప్రభుత్వాలు చేస్తున్న కుట్రను చూసి శ్రీకాంతాచారి ఆత్మహూతికి పాల్పడడం విద్యార్థులు చనిపోతున్నారనే బాధతో తన రివాల్వర్తో 2009 డిసెంబర్ 1న నుదుట కాల్చుకొని తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప వ్యక్తి పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ అన్నారు.పెంట నరసింహ ,కుక్కదుగు సోమయ్య, కొలుపుల అమరేందర్ ,సాదు విజయ్ ,ఇట్టబోయిన గోపాల్ ,పిట్టల బాలరాజు ఎనబోయిన జాంగిర్ ,బీసుకుంట్ల సత్యనారాయణ,దిడ్డికాడి భగత్ , ,తుమ్మల పాండు ,ఉడుత భాస్కర్ ,మాటూరి అశోక్,బీమరి నర్సింహ ,షాగంటి నర్సింహ,గీస ఆనంద్,యాట వెంకటేష్,బోయినీ రాములు,మౌటం రవి,బోయిని బాలయ్య,కొలుపుల నాగరాజు,గుర్రాల శినగేందర్,జిన్న కృష్ణ,బాలరాజు,తుమ్మల నగేష్,పెంటబోయిన నాగరాజు,కుక్కధుగు కృష్ణ,ముదిరాజ్ ఉద్యోగ సంఘ నాయకులు మాటూరీ అశోక్ మెద బోయిన మురళీమోహన్ కుక్కదుగు నరేష్ తనకి ఉప్పలయ్య జింకల రాంబాబు బీసీ జెఏసి ప్రతినిధులు గొట్టిపాముల బాబురావు కొత్త బాలరాజు సుర్వి శ్రీనివాస్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిపిఫ్ ఫైనల్ పేమెంట్స్ కు వడ్డీ కలపండి

**●జడ్పీ సీఈఓ కు పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ వినతి**



జగిత్యాల జిల్లా పరిషత్ పరిధిలో పనిచేయుచు ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ 2023బి2024, 2024బి2025 ఆర్థిక సంవత్సరం వడ్డీ కలిపి ఫైనల్ పేమెంట్ చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గౌతమ్ రెడ్డికి, ఉప ముఖ్య కార్యనిర్వాహణ అధికారి నరేష్ కి పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.దాదాపు జిల్లాలో 30 మంది ఉద్యోగ ఉపాధ్యాయుల జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్స్ ఫైలు పెండింగ్ లో ఉన్నాయి వాటిని వెంటనే పరిష్కరించగలరని కోరారు.

# నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**●డీఎస్పీ రఘు చందర్,రూరల్ సీ.ఐ సుధాకర్**

**●నామినేషన్ కేంద్రాలలో వద్ద పటిష్ట బందోబస్తు**




రెండవ విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా రాయికల్ మండలంలోని ఆలూరు, సారంగాపూర్ మండలంలోని లచక్కపేట గ్రామంలోని సర్పంచి ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్ నామినేషన్ల ప్రక్రియను అక్కడ అధికారులతో అడిగి తెలుసుకుని నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తు లను పంపవద్దని అన్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ అఫ్ కండక్ట్) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్పి వెంట డీఎస్పీ రఘు చందర్, రూరల్ సీ.ఐ సుధాకర్,ఎస్.ఐ లు సుదీర్ రావు,గీత సిబ్బంది, తదితరులున్నారు.

# తాజ్పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ర్యాకల సంతోష - శ్రీనివాస్

**●నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు..**





తాజ్పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ర్యాకల సంతోష - శ్రీనివాస్ గార్లు ఈరోజు అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి ఎన్నికల క్లస్టర్ లో నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

ర్యాకల సంతోష - శ్రీనివాస్ మద్దతు తెలుపుతూ తాజ్పూర్ గ్రామం నుండి అనంతారం ఎన్నికల క్లస్టర్ కార్యాలయం వరకు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు సమర్పించారు. గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు వారి వెంట పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ శ్రీకాంత్ చారి వర్ధంతి సభకు...







**టీ యు జేఏసీ**

డిసెంబర్ 3న హైదరాబాద్ ఎల్బీనగర్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఆత్మ బలిదానం చేసుకున్న అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సభకు మానుకోట నుండి తెలంగాణ ఉద్యమ జేఏసీ సిద్ధం అయ్యింది.. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రవి మాట్లాడుతూ... అధిక సంఖ్యలో మహబూబాబాద్ జిల్లా నుండి పాల్గొనాలని, పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో వేముల ఏకాంతం, మెంగు వెంకన్న,గుడిబోయిన, వెంకటేశ్వర్లు, వేముల అయోధ్య రాములు,సత్యనారాయణ,సామవెంకటరెడ్డి,గంధసిరి వేణు,మొత్కూర్ శంకర్, రేసు ఐలయ్య గౌడ్కట్ట వెంకట చారి, రచ్చ శ్రీకాంత్,వాసం వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభివృద్ధికై కృషి చేయాలి : బొడ్డు ఏసుబాబు.

**- పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలి.**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు అయినటువంటి తీన్మార్ మల్లన్న ను పార్టీ ప్రధాన కార్యాలయంలో కలవడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల వీరనారాయణ, బొడ్డు ఏసుబాబు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరగబోతున్న స్థానిక ఎన్నికల్లో వివిధ ప్రాంతాలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున అనేక మంది అభ్యర్థులు నిలబడటం జరిగిందని, వారందరి గెలుపే లక్ష్యంగా ఎస్సీ,ఎస్టీ ,బీసీ ,మైనారిటీ ప్రజలందరూ కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 2029 లో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించే దిశగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు అందరూ సమాయత్తం కావాలని, నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగించడం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని గ్రామాల వారీగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు అందరూ ప్రజలతో మమేకం అవుతూ మెలగాలని సూచించారు. ప్రజల అభిమానం చూరగొన్న ఏ పార్టీ విజయవకాశాలను ఆపిన దాఖలాలు లేవని, 2029 శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేయాలని కోరారు.

## ఎల్కతుర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా అంబాల స్వప్న, స్వామి

**●అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రచారం ప్రారంభించారు**





కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎల్కతుర్తి సర్పంచ్ అభ్యర్థి అంబాల స్వప్న స్వామి సోమవారం ఎల్కతుర్తి అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఎన్నికల ప్రచార సన్నాహక కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు కాంగ్రెస్ అనుబంధ సంఘ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు, ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి స్వప్న స్వామి మాట్లాడుతూ, ఎల్కతుర్తి గ్రామం పైన రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎల్కతుర్తి గ్రామాన్ని సిటీ తరహాలో అభివృద్ధి చేయడం జరిగింది అని పేర్కొన్నారు. గత రెండు ఏళ్లలో మంత్రి చూసిన అభివృద్ధి మన కళ్ళ ముందు కనబడుతుంది అని తెలియజేశారు. తనను ఎల్కతుర్తి గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మన గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఉచిత కరెంటు కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని తెలియజేశారు. మంత్రి సహకారంతో ఎల్కతుర్తి బస్టాండ్ చౌరస్తా సుందరీ కరణ మరియు గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి ఎల్కతుర్తి సర్పంచిగా భారీ మెజారిటీతో అంబాల స్వప్న స్వామిని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొడిశాల రాజయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొల్లెపోగు డాక్టర్ రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుడెల్లి నవీన్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ ( బక్కి) మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు గోలి శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్, సీనియర్ నాయకులు పాక రమేష్, పిన్నింటి సుష్మ రెడ్డి, తోకల శ్రీనివాస్, శ్రీపతి సదానందం, గొడిశాల అర్జున్ గౌడ్, గొడిశాల నరేష్, కడారి సురేందర్, పున్నంచందర్, గొడిశాల వినయ్ గౌడ్, బుచ్చి రాములు, వీణవంక రమేష్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండలంలో మెజారిటీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటాం.

**●నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్.**



మహేశ్వరం మండలం మొహబ్బత్ నగర్ గ్రామంలోని కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్ పార్టీల నాయకులు మండల బిజెపి అధ్యక్షులు యాదీష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ సమన్వయంతో సోమవారం మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో కేతావత్ రవి నాయక్ వారి సహచరులతో కలిసి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీరాములు వారికి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అందెల శ్రీరాములు మాట్లాడుతూ.. మహేశ్వరం మండలంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని మెజారిటీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని ఆయన సూచించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి, గ్రామీణాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, తుమ్మటి కృష్ణ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కొర చక్రు, కొర బాబుల నాయక్, లాలూ నాయక్, ఆంజనేయులు, దేవేందర్ శేఖర్, శ్రీకాంత్, శ్రీనాథ్, అనిల్, ప్రవీణ్, నరేందర్, కుమార్, శివ, బన్నీ, విజయ్, శ్రీధర్, భాస్కర్, చిన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జైపూర్ మండలంలో ఐదు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు,



మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జైపూర్ మండల పరిధిలోని 20 గ్రామపంచాయతీలకు గాను ఐదు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లుగా జైపూర్ మండల అధికారులు పేర్కొన్నారు. ఆర్ఓ, ఏఆర్ఓ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది తో కలిసి సోమవారం మండల అధికారులు సమీక్ష నిర్వహించి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. అదే క్రమంగా ఎన్నికల ప్రక్రియ వివరాలను ఈ క్రింది విధంగా వెల్లడించారు.ఈ నెల 3 నుండి 5 వరకు నామినేషన్ల స్వీకరణ, ఆరవ తేదీన అభ్యర్థుల పరిశీలన, చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితాను వెల్లడించడం, ఏడవ తేదీన అభ్యర్థనలకు చివరి తేదీ,8వ తేదీన అభ్యర్థనల పరిష్కరణకు చివరి తేదీ, 9వ తేదీన అభ్యర్థిత్వం ఉపసంహరణతో పాటు, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితాను విడుదల ప్రకటిస్తారు. ఈనెల 17 వ తేదీన ఉదయం 7 :00గంటల నుండి మధ్యాహ్నం గం 1:00 వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి గెలిచిన అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు.మిట్టపల్లి, జైపూర్, ఇందారం, శెట్టిపల్లి, వేలాల గ్రామాల్లో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్, మాట్లాడుతూ స్థానిక ఎన్నికల సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలన్నారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని మండల అధికారలతో పాటు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలోజైపూర్ తహసిల్దార్ వనజా రెడ్డి, ఎంపీఓ శ్రీపతి బాబురావు తదితర అధికార సిబ్బంది పాల్గొన్నారు.

---

## తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన హైకోర్టు



శిఖా గోయల్ సీవీ ఆనంద్ స్టీఫెన్ రవీంద్ర లాంటి ఐపీఎస్ ఆఫీసర్లను ఐఏఎస్ క్యాడర్లో ఎందుకు కొనసాగిస్తున్నారో వివరణ ఇవ్వాలని చీఫ్ సెక్రటరీకి నోటీసులు జారీతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 26వ తేదీన విడుదల చేసిన జీవో 1342 ప్రకారం పలువురు ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించిందని అది చట్టవిరుద్ధమని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన వడ్ల శ్రీకాంత్ అనే న్యాయవాదిఈ పిటిషన్ విచారిస్తూ శిఖా గోయల్ సీవీ ఆనంద్ స్టీఫెన్ రవీంద్ర లాంటి ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా ఎందుకు కల్పించారో డిసెంబర్ 10వ తేదీ లోపు వివరణ ఇవ్వాలని చీఫ్ సెక్రటరీకి నోటీసులు జారీ చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద.

## కోతులనడుమ గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ నామినేషన్



హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం కోతుల నడుమ గ్రామ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరఫున బలపరిచిన అభ్యర్థి, న్యాయవాది ఎర్రోళ్ల రమేష్ సోమవారం నామినేషన్ పత్రాలు సమర్పించారు. గోపాల్‌పూర్‌లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు భారీగా తరలివచ్చి శక్తిని చాటారు.

నామినేషన్ అనంతరం అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ మాట్లాడుతూ, "గ్రామ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాను. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం నా ప్రథమ ధ్యేయం" అని తెలిపారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల జగన్, పల్ల బోయిన రాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రావణ్, శ్రీపతి, మొగిలి, రాజేష్, విజయ్, మట్ల రాజయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.నామినేషన్ దాఖలు సందర్భంగా గ్రామంలో ఉత్సాహ వాతావరణం నెలకొనగా, కాంగ్రెస్ అభ్యర్థి విజయంపై కార్యకర్తల్లో విశ్వాసం వ్యక్తమవుతోంది.

## శ్రీమతి లక్ష్మీ భవాని గారి ఉద్యోగ విరమణ







ఈరోజు విజయ విద్యా మందిర్ పాఠశాలలో హెచ్ఎం సిస్టర్ అనిత గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి భూక్య సైదా నాయక్ మరియు పాఠశాల కరస్పాండెంట్ సుందరి గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది భవాని గారు గత 38 సంవత్సరాలుగా పాఠశాలకు చేసిన విద్యా సేవల గురించి కొనియాడారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రభుత్వ రిటైర్డ్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మీ భవాని గారి బంధుమిత్రులు హాజరై వీరిని ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పారుపల్లి చంద్రశేఖర్ రాంబాబు నరసింహమూర్తి హరిబెండ్ అప్పారావు ఎం ఎస్ ఎన్ రాజు కే వివిఎన్ మూర్తి దేవదానం చంద్రయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న ముల్లి పావని జంగయ్య యాదవ్



ఘట్కేసర్ మాజీ ఉప సర్పంచ్ రాజబోయిన యాదగిరి యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్,కొమురవెల్లి ఆలయ కమిటీ డైరెక్టర్ మెరుగు నరేష్,దిశా రిపోర్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456